# ఎన్నికల సామాగ్రికి పటిష్ట భద్రత



గోడౌన్ సందర్శిస్తున్న అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి

**రంగారెడ్డి అర్బన్, అక్టోబరు11, ప్రభాతవార్త:** ఎన్నికల సామగ్రి భద్రపరిచిన గోడౌన్‌లను జిల్లా అదనపు కలెక్టర్ చంద్రరెడ్డి శనివారం రాజేందర్ నగర్‌లో ఈవీఎం గోడౌన్‌ను సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్ర స్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్‌కు వేసిన సీళ్లను పరిశీలించి, బ్యాలెట్ యూనిట్లు, కంట్రో ల్ యూనిట్లు, వివిప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలిం చారు. అదనపు కలెక్టర్ వెంట రాజేందర్ నగర్ తహశీల్దార్ రవిందర్‌దత్తు, వేర్‌హౌస్ ఇంచార్జీ రాములు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.




రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



బిసిలను నమ్మించి గొంతు కోశారు 2

నిఘా కెమెరాలు లేకపోతే చర్యలు తీసుకుంటాం
వ్యాపార సంస్థలకు పోలీసుల వార్నింగ్ 3

హకీంపేటలో ఆధ్యాత్మిక సందడి


# ఆరుగాలం కష్టం ఆవిరి



పత్తి రైతుల వెన్ను విరిచిన వరుస వర్షాలు

చేనుపైనే తడిసిపోతున్న పంట మురిగిపోతున్న కాయలు

సగానికి పడిపోయిన దిగుబడులు

కేంద్రం మద్దతు ధర 8,110

రూ.5 వేల నుండి 6 వేలు మాత్రమే చెల్లిస్తున్న ప్రైవేటు వ్యాపారులు

సిసిఐ కేంద్రాల కోసం రైతుల నిరీక్షణ

**రంగారెడి అర్బన్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** ఈ ఏడాది పత్తి పంట సాగు రైతుల అంచనాలను తారుమారు చేసింది. దీంతో ఆరుగాలం కష్టించిన అన్నదాతలు నష్టాల ఊబిలో చిక్కుకున్నారు. జిల్లాలో సుమారు 3.40 లక్షల ఎకరాల్లో ఈ ఏడాది పత్తి సాగైంది. జిల్లా వ్యాప్తంగా కురిసిన అధిక వర్షాలు పత్తి రైతుల వెన్ను విరిచాయి. మే చివరి వారంలో ప్రారంభమైన వర్షాలు అక్టోబరు రెండో వారం గడుస్తున్నా వీడటం లేదు. సాధారణంగా జూన్, జూలై నెలల్లో పత్తి సాగును రైతులు ప్రారంభిస్తారు. ఆ సమయంలో కురిసే వర్షాలతో పత్తి ఏపుగా పెరిగి ఆగస్టు నాటికి కాపు దశకు చేరుకుంటుంది. సెప్టెంబరు రెండో వారం నుంచి పత్తి సేకరణ మొదలుపెట్టి డిసెంబరు నాటికి పూర్తిచేస్తారు. ఈసీజన్‌లో సాధారణం కంటే రెండు మూడు రెట్ల అధికంగా నమోదైన వర్షపాతం పత్తి పంటపై తీవ్రంగా ప్రభావం చూపించింది.



నల్లబారిన పత్తి కాయల దృశ్యం

### పత్తి కాయలు మురిగిపోతున్నాయ్

గూడ, పూత వచ్చినట్లు వచ్చి రాలి పోయింది. కాసిన కాయలు కూడా వర్షాల కారణంగా మొదటి దశలో పగలడంతో వాటిని ఏరేందుకు కూడా వరుస వర్షాల వలన సాధ్యం కాలేదు. దీంతో పత్తి పూర్తిగా తడిసి పోయి నల్లగా మారుతోంది. కాయలు మురిగిపోతున్నాయని రైతులు ప్రభాతవార్త ప్రతినిధికి వివరించారు. తడిసిన పత్తిని తీయడానికి కూలీల సంఖ్యను రెట్టింపు చేయాల్సి వస్తోందని.. దీంతో కూలి ఖర్చు మరింత భారం అవుతోందని వాపోయారు.

### పెట్టుబడి ఖర్చులు రావడం కష్టమే...

గతంలో కంటే పత్తి పంటకు పెట్టుబడులు విపరీతంగా పెరిగాయి. ఎకరం పత్తి పంట సాగు చేయాలంటే కౌలుతో కలిపి రూ.60 వేల వరకు ఖర్చులు అవుతున్నాయి. ఎకరం భూమి కౌలు ధర రూ.20 వేల వరకు ఉండగా.. ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు కలిపి మరో రూ.25 వేలు అవుతున్నాయి. పత్తి సేకరణకు కిలోకు రూ.15 నుంచి రూ.20 వరకు, కూలీ పద్ధతిలో అయితే రూ. 350 నుంచి రూ.500 వరకు ఖర్చులు అదనంగా అవుతున్నాయి. ఇంత చేస్తే సాధారణంగా 10 క్వింటాళ్ల వరకు సగటున దిగుబడి వచ్చే పత్తి ప్రస్తుత పరిస్థితుల్లో కనీసం 5 క్వింటాళ్ల నుంచి 6 క్వింటాళ్లకు మించి ఎక్కువ వచ్చే పరిస్థితి లేదని రైతులు చెప్పారు.

### జాడలేని కొనుగోలు కేంద్రాలు

కేంద్ర ప్రభుత్వం కాటన్ కార్పొరేషన్ ద్వార పత్తి కొనుగోలు చేస్తామని చెప్పినప్పటికీ నేటి వరకు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు తమ పత్తిని దళారులకే అమ్ముకుంటున్నారు. దీంతో రైతుకు అందవలసిన 8110 రూపాయల గిట్టుబాటు ధర అందడంలేదు.

దళారీలు 5 వేల నుండి 6వేలు మధ్య మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. ఫలితంగా రూ.2 వేలు నుండి రూ.3 వేలు నష్టం వాటిల్లుతోందని రైతులు తెలిపారు. ఓవైపు అధిక వర్షాలతో తగ్గిన దిగుబడి.. మరోవైపు పత్తి నల్లగా మారడం, సీసీఐ కొనుగోళ్లు లేకపోవడంతో పత్తి రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.

### నిండా మునిగిపోయాం



ఆరుతడి వ్యవసాయం చేసే రైతులను పత్తి దెబ్బతీస్తే సాగునీటి వనరులు ఉన్నచోట వరిని తెగుళ్ల పీడిస్తున్నాయి. అధిక వర్షాల కారణంగా కాండం కుళ్లు, సూడ దోమ, కంకినల్లి, బ్లాస్టింగ్ తెగుళ్ల తీవ్రంగా వస్తున్నాయి. దీని కారణంగా వరి పొట్ట దశలో ఉండగా గింజలు తాలు గా మారిపోతున్నాయి. కొన్నిచోట్ల పెట్టుబడి ఎక్కువ వుతోంది. వర్షాకాలం ముందుగానే చేతికి వస్తుందని ఆనందపడితే తెగుళ్ల పంటలను ఆశించి నాశనం చేస్తున్నాయి.

– దండు రవిందర్ గౌడ్
రైతు ఆర్కపల్లి, మాడ్గుల మండలం

# చుక్కల మందుకు చక్కగా రారండి

నేడు జిల్లా వ్యాప్తంగా పల్స్‌పోలియో కార్యక్రమం

ఏర్పాట్లు సిద్ధం చేసిన అధికార యంత్రాంగం

1,125పల్స్‌పోలియో కేంద్రాలు ఏర్పాటు

5.25 లక్షల మంది ఐదేళ్లలోపు పిల్లలకు వేయనున్న చుక్కలు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 11, ప్రభాతవార్త :** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం ఆదివారం జరుగనుంది. దీనికి సంబంధించి మేడ్చల్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ఆధ్వర్యంలో (అధికార యంత్రాంగం) ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయటానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఆరోగ్య, వైద్య శాఖతో పాటు వివిధ శాఖల వారు సమన్వయంతో ఉండి పాల్గొని పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లా వ్యాప్తంగా 1,125పల్స్ పోలియో కేంద్రాలు (బూతులు) ఏర్పాటు చేశారు. వీటిలో జిల్లాలో ఉన్న ఐదేళ్లలోపు పిల్లలు 5లక్షల24వేల973మందికి పల్స్ పోలియో చుక్కలు వేయటానికి డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సి.ఉమాగౌరి అన్ని ఏర్పాట్లు చేశారు. దీనిని నిర్వహించటానికి అమలుకు 31మొబైల్ టీమ్స్, 31ట్రాన్సిస్ట్ పాయింట్లు ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించి సిబ్బందిని పోలింగ్ కేంద్రాల వారీగ ఏర్పాటు చేశారు. ఐదేళ్లలోపు పిల్లలందరికి పల్స్ పోలియో చుక్కలు వేసేలా వైద్యులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. ప్రతి గ్రామంలో, పట్టణంలో పల్స్ పోలియో కేంద్రాలు ఉంటాయని ఐదేళ్లలోపు పిల్లలందరికి చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు, ప్రజాప్రతినిధులకు, సంబంధిత అధికారులకు, ప్రజలకు సూచించారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగ నిర్వహించటానికి జిల్లా స్థాయి వైద్య అధికారుల పర్యవేక్షణ ఉంటుందని డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ సి.ఉమాగౌరి తెలియజేశారు. అదే విధంగా ఈ నెల 13నుంచి 15వ తేదీ వరకు ఇంటింటా సిబ్బంది పర్యటించి మిగిలిన పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయటం జరుగుతుందని ఆమె వివరించారు.



కన్హ శాంతి వనంలో దాజీ రచించిన గ్రంథాన్ని విడుదల చేస్తున్న కేంద్ర ఆయుష్ మంత్రి ప్రతాపరావు జాదవ్

## ఆరోగ్యకరమైన సమాజమే మోడీ సర్కార్ లక్ష్యం

### కేంద్ర ఆయుష్ మంత్రి ప్రతాప్ రావు జాదవ్

**నందిగామ, అక్టోబరు 11, ప్రభాతవార్త :** ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించడంలో, ఆరోగ్యకరమైన దేశాన్ని నిర్మించడంలో ప్రధాని మోడీ సర్కార్ చేస్తున్న కృషి గర్వించదగినదని కేంద్ర ఆయుష్ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ స్పష్టం చేశారు. శనివారం నందిగామ మండలం కన్హ శాంతి వనంలో జరిగిన 3 వ అంతర్జాతీయ ఆరోగ్య శ్రేయస్ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం శ్రీ రామచంద్ర మిషన్ అధ్యక్షులు, గైడ్ ఆఫ్ ఆర్ట్ ఫుల్ నెస్ రచించిన హార్ట్ ఫుల్ నెస్ వే బుక్ 2 పుస్తకాన్ని ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయం, ఆయుర్వేద జ్ఞానం ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడడంలో శ్రీ రామచంద్ర మిషన్ ద్వార కణః శాంతివనం ఆర్ట్ ఫుల్ నెస్ వేదిక కావడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో దేశ, విదేశాల నుండి వచ్చిన ఆరోగ్య నిపుణులు, మేధావులు, వైద్య ప్రతినిధి బృందాలు ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు ఆరోగ్య పరంగా ఎదుర్కొంటున్న సమస్యలపై తమ గళాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో న్యూఢిల్లీలోని ఎయిమ్స్ సెంటర్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్ రీసెర్చ్ కార్డియాలజీ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ గౌతమ్ శర్మ, ఎన్ ఎం ఆర్ మరియు ఎమ్మారై ఫెసిలిటీ విభాగం డాక్టర్ రామ జయసుందర్, మురార్జీ దేశాయ్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగ డాక్టర్ కాశీనాథ్ సమగండి తదితరులు పాల్గొన్నారు. అంతేకాకుండ దేశ విదేశాల నుండి వచ్చిన నిష్ణాతులైన వైద్యులు తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో పాల్గొన్న జాతీయ కాంగ్రెస్ నాయకురాలు అంజలీ నింబాల్కర్, నేతలు

## క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేద్దాం

### కాంగ్రెస్ జాతీయ నేత అంజలీ నింబాల్కర్ దిశానిర్దేశం

**మేడ్చల్, అక్టోబరు 11. ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలోని డీసీసీ భవన్‌లో శనివారం కాంగ్రెస్ పార్టీ బలోపేతం కొరకు కీలక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్టీ జాతీయ నాయకురాలు, కర్ణాటక రాష్ట్ర ఖానాపూర్ మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ అంజలీ నింబాల్కర్ విచ్చేశారు. ఈ సందర్భంగా ముఖ్య మిగతా 2లో



సమావేశంలో మాట్లాడుతున్న బిబ్లాక్ అధ్యక్షులు మహేశ్‌గౌడ్ తదితరులు

## గురుకుల్ అభివృద్ధికి బాసట

-టిసిలు తీసుకోమన్న హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలి

-ప్రజాప్రతినిధుల డిమాండ్

**ఘట్‌కేసర్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** గురుకుల్ హైస్కూల్, జూనియర్ కళాశాలను అభివృద్ధి పరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్‌లోని గురుకుల్ విద్యాసంస్థను శనివారం మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు సందర్శించారు. గురుకుల్ హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థులు సంఖ్య తగ్గిపోయినందున టీసీ తీసుకొని వెళ్లాలని ప్రధానో పాధ్యాయురాలు రజని ఒత్తిడి చేస్తున్నారని విద్యార్థిని, విద్యార్థులు మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్‌ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యను తెలియజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు టీసీ కావాలని ఒక ధరఖాస్తు చేయాలని ఆమె ఇబ్బందులకు గురిచేస్తుందని తెలిపారు. దీంతో మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్ నాయకులతో కలిసి గురుకుల్‌కు చేరుకొని విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. గురుకుల్‌కు జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్‌బాబు ద్వారా నిధులు మంజూరు చేయించి తరగతిగదుల నిర్మాణం చేయిస్తుంటే మరోవైపు హెచ్‌ఎం రజని

# అవినీతి అంతస్తులు

గుండ్లపోచంపల్లి గడ్డ మున్సిపాల్టీలో అడ్డగోలు నిర్మాణాలు

అక్రమార్కులకు టౌన్ ప్లానింగ్ పచ్చజెండా

నిబంధనలకు భిన్నంగా జీ ప్లస్ ఫైవ్ కట్టడాలు

ముడుపుల సరఫరాలో మాజీల మధ్యవర్తిత్వం



గుండ్లపోచం పల్లిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనం

**మేడ్చల్, అక్టోబరు 11 ప్రభాతవార్త :** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో అవినీతి పరాకాష్టకు చేరింది. పాలకవర్గ పదవీకాలం ఈ సంవత్సరం జనవరి 26 తో ముగియడంతో పాలనా పగ్గాలు అధికారుల చేతికి వెళ్లాయి. ప్రజాప్రతినిధుల హయాంలో తెరిచిన అవినీతి ద్వారాలు నేటి వరకూ కొనసాగుతూనే ఉన్నాయి.

ప్రస్తుతం టౌన్ ప్లానింగ్ విభాగంలో పనిచేస్తున్న సూపర్వైజర్ వ్యవహారం స్థానికుల్లో తీవ్ర చర్చనీయాంశం అయింది. పర్మిట్, అప్రూవల్, కన్వర్షన్ ఫీజులు పక్కనపెట్టి ముడుపులు ముట్టచెబితే చాలు అన్ని అనుమ తులూ వచ్చేస్తున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ నిబంధనల ప్రకారం జీ ప్లస్ టు వరకే అనుమతులు ఇవ్వాలి. వాస్తవానికి గుండ్లపోచంపల్లిలో జీ ప్లస్ ఫోర్, జీ ప్లస్ ఫైవ్ అంతస్తుల భవనాలు దర్జాగా వెలుస్తున్నాయి. సెల్లార్ పేరుతో రోడ్లను ఆక్రమించడం, అనుమతి లేకుండానే పెంట్‌హౌస్‌లు కట్టేయడం సాధారణ మైపోయింది. ప్రతి అదనపు అంతస్తు వెనుక పెద్ద ఎత్తున అక్రమ లావాదేవీలు జరుగుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి.

సాధారణ ప్రజలు తమ 60-70 గజాల భూమిలో ఒక చిన్న ఇల్లు కట్టుకోవాలంటే టౌన్ ప్లానింగ్ సిబ్బంది కఠిన నిబంధనల పేరుతో అడ్డంకులు పెడతారని స్థానికులు తెలిపారు. పర్మిషన్ కోసం వెళ్తే నెలలు గడిచినా పని కాదని వాపోతున్నారు. కోట్లాది రూపాయలు విలువైన కట్టడాలు ఎటువంటి అధికార అనుమతులు లేకుండా చకచకా నిర్మాణమవుతున్నాయని వివరించారు.

ఇటీవల కొత్త కమిషనర్ బాధ్యతలు స్వీకరించినప్పటికీ, పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని ఆరోపించారు. కొన్ని అక్రమ నిర్మాణాలపై నోటీసులు జారీ చేశామని చెబుతున్నా, వాటిపై చర్యలు కనిపించటం లేదని నిరసన వ్యక్తం చేస్తున్నారు. నోటీసులు ఇవ్వడంతో సరిపోదని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు, పాలకవర్గం రద్దయినా మాజీ కౌన్సిలర్లు, రాజకీయ నాయకులు ఇప్పటికీ అధికారులపై ప్రభావం చూపుతున్నారని ఆరోపిస్తున్నారు. వారి ద్వారానే అవినీతి మూటలు మున్సిపల్ మిగతా 2లో

## మాతాశిశు సంరక్షణపై అవగాహన పెంచుకోవాలి

**కడ్తాల్, అక్టోబర్ 11, ప్రభాత వార్త :** కడ్తాల్ మండల పరిధిలోని గోవిందయిపల్లి తండాలో శనివారం ఐసిడిఎస్ అధ్వర్యంలో పోష ణ మాసోత్స వం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సి న ఆహారం, ఆరోగ్య సంరక్షణపై అంగన్వా డీ టీచర్లకు ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత అవగాహన కల్పిం చారు. అదేవిధంగా చిన్నపిల్లల ఆరోగ్య సంరక్షణపై వివరించారు. మాత, శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యంగా పనిచేయలని సిబ్బం దికి సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, గర్భిణీ లు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.


పోషన్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న అంగన్‌వాడి కార్యకర్తలు

## పోషకాహారం ఆరోగ్యానికి ఎంతో మేలు

**జిల్లేడు చౌదరిగూడెం, అక్టోబరు 11, (ప్రభాతవార్త):** పోషక ఆహారం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ఐసిడిఎస్ సూపర్ వైజర్ గీత అన్నారు. శనివారం మండలంలోని ఇంద్రనగర్ పాఠ శాల ఆవరణలో పోషన్ అభియాన్ కార్యక్రమంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. గర్భిణిలు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. చిరుధా న్యాలు, పప్పులు, ఆకుకూరలు, పండ్లు, గుడ్లు, పాలు తదితర పదార్థాలల్లో పోషక విలువలు మెండుగా ఉంటాయని తెలిపారు. పోషకాహారంపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలన్నారు. గర్భిణీ లకు శ్రీమంతం, చిన్నారులకు అన్న ప్రసన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు అనుసుజ, ఊర్మిళ, వసంత, ప్రమీల, పుష్ప, శోభారాణి, కవిత, భారతి, మంగమ్మ, విజయ. తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

**పూడూరు, అక్టోబరు 11, ప్రభాతవార్త :** విద్యుదాఘాతంతో ఓ ఎద్దు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన వికారా బాద్ జిల్లా పూ దూరు మండలంలో చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. కెరవెల్లి గ్రామానికి చెందిన ఫయాజ్ అనే రైతు శనివారం తన కాడె డ్లను మేపేందుకు పొలంవైపు తీసు కెళ్లాడు. మధ్యాహ్నం సమ యంలో అవి మేత మేస్తుండగా


ఎద్దు మృతితో విషాదంతో కుప్పకూలిన బాధిత రైతు

పైన వేలాడుతున్న విద్యుత్తు ఎల్టీలైన్ వైరుతెగి ఒక ఎద్దుపై పడింది. దీంతో షాక్‌కు గురై ఎద్దు అక్కడికక్కడే మృతిచెంది. మృతి చెందిన ఎద్దు విలువ సుమారు రూ.లక్ష విలువ చేస్తుందని ఫయాజ్ తెలిపారు. విద్యుత్‌శాఖ నిర్లక్ష్యంగానే ఎద్దు మృతి చెందిందని స్థానికులు మండిపడుతున్నారు. ప్రభుత్వం బాధిత రైతుకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## పల్స్ పోలియోను సద్వినియోగం చేసుకోవాలి

**మేడ్చల్, అక్టోబర్ 11. ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని మున్సిపల్ ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ కోరారు. ఈనెల 12న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమంలో 05 సంవత్సరాల వయస్సు లోపు చిన్నారులకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని తెలిపారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలో కిష్టాపూర్ బస్తి ధవాఖాన, చెక్ పోస్ట్ పీహెచ్‌సీ, మేడ్చల్ పట్టణం లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్, పాత గ్రామ పంచాయతీలోని బస్తి ధవాఖాన, మున్సిపల్ కార్యాలయం, టీటీడీ కళ్యాణ మండ పం, వీకర్ సెక్షన్ కాలనీ, హరిజనవాడ ప్రైమరీ స్కూల్, వెటర్నరీ హాస్పిటల్, ఈఎస్ఐ హాస్పిటల్, ఉమా నగర్ అంగన్‌వాడీ సెంటర్, ఎన్‌జీవో కాలనీ వాటర్ ప్లాంట్‌లో పల్స్ పోలియో సెంటర్లు ఏర్పాటు చేశారని, అదే విదంగా మేడ్చల్ బస్ డిపో, రైల్వే స్టేషన్‌లో కూడ పల్స్ పోలియో ట్రాన్సిట్ సెంటర్లు ఉంటాయని తెలిపారు. అందుబాటులో గల సెంటర్‌కు ప్రతి 5 సంవత్సరాల లోపు పిల్లలను తీసుకెళ్లి పోలియో చుక్కలు వేయించాలన్నారు.

**ఐదేళ్లలోపు పిల్లలకు తప్పనిసరి: కమిషనర్**

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ పరిధిలోని పలు బస్తీదవాఖానాల్లో ఈ నెల 12వ తేదిన పల్స్ పోలియో చుక్కలు పంపిణీ చేస్తున్నామని ఈ అవకాశాన్ని మున్సి పల్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నిత్యానందం తెలిపారు. 0 నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. పోలియో మహమ్మారి నిర్మూలనకు ఐదేండ్లలోపు పిల్లలున్న తల్లితండ్రులు తప్పక తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు. ప్రభుత్వ బస్తీ దవాఖానాలు, నారపల్లిలోని పిహెచ్‌సీ సెంటర్‌తో పాటు పలు ప్రధాన కూడళ్లల్లో పల్స్ పోలియో కేంద్రాలు ఉదయం నుండి సాయంత్రం పనిచేస్తాయని ఈ అవకాశాన్ని చిన్నారుల తల్లితండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.


నారపల్లిలో ఇందిరమ్మ ఇంటిని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ నిత్యానందం

## దశలవారీగా బిల్లులు మంజూరు చేస్తాం

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** పోచారం మున్సి పల్ నారపల్లి 11వ వార్డులో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను శనివారం మున్సిపల్ కమిషనర్ నిత్యానందం పరిశీ లించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కమిషనర్ కోరారు. ఇండ్ల నిర్మాణం బట్టి దశలవారిగా బిల్లులు మంజూరు అవుతాయని లబ్ధిదారులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ, మున్సిపల్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మాధవి రాజు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల పరిష్కారంలో రెవెన్యూ నిర్లక్ష్యం వీడాలి

**కేశంపేట, అక్టోబరు 11, ప్రభాతవార్త :** కేశంపేట రెవెన్యూ కార్యాల యంలో అధికారుల అలసత్వం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని బిజెపి రంగారెడ్డి జిల్లా జిల్లా సాంస్కృతిక శాఖ కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి తెలిపారు. ఆదాయ, కుల వంటి ధృవ పత్రాల కోసం రోజుల తరబడి తిరగాల్సి వస్తోందని పేర్కన్నారు. భూమి నకళ్ల కోసం, రేషన్ కార్డుల మంజూరు కోసం చేసిన దరఖాస్తులు కూడా నెలలుగా పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. అధికారులు స్పందించి కార్యాలయంలో జరిగే పనులను నిర్లక్ష్యం చేయకుండా త్వరితగతిన పూర్తి చేయాలని నరేందర్ రెడ్డి కోరారు.

## నటుడు శ్రీకాంత్ భరత్‌పై కేసు నమోదు

**హైదరాబాద్, అక్టోబరు11, ప్రభాతవార్త**

జాతిపిత మహాత్మాగాంధీపై సినీ నటుడు శ్రీకాంత్ భరత్ చేసి నట్లుగా చెబుతున్న అనుచిత వ్యాఖ్యల వివాదం తీవ్ర రూపం దాల్చింది. ఈ వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ వెంకట్ బల్మూరి, సదరు నటుడిపై దేశద్రోహం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# బిసిలను నమ్మించి గొంతు కోశారు


సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి నాయకులు

**కుల్కచర్ల, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల పేరుతో కాలయాపన చేసి నమ్మించి గొంతు కోశారని బిజెపి కుల్కచ్చర్ల మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు గాదె మహిపాల్ ముదిరాజ్ అన్నారు. శనివారం కుల్కచర్ల మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ ఆడుతున్నటువంటి గ్రామాలు నిరసిస్తూ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికల ు నిర్వహించినట్లే నిర్వహించి బీసీల యొక్క నోటికాడి ముద్ద ు లాగేసుకుని వారి ఆత్మగౌరవంతో ఆటాడుకుందని అన్నారు. ప్రభుత్వం శాస్త్రియంగా రాజ్యాంగబద్ధంగా జీవో 9 ఏర్పాటు చేసి ఉంటే హైకోర్టు స్టే ఇచ్చేది కాదని ఈ వ్యవహారాన్ని భారతీయ జనతా పార్టీపై నెట్టెయ్యాలని ప్రయత్నం చేస్తుందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు భారతీయ జనతా పార్టీ నాయకులు మద్దతు ఇవ్వ లేదా అని ప్రశ్నించారు. చట్టబద్ధంగా మార్గదర్శకాలు పాటించకుండా స్థానిక సంస్థల ఎన్నికల ు జరపాల ుకోవడం ఆ తర్వాత దానిపై స్టే రావడం కాంగ్రెస్ చేయించిన కుట్రలోని భాగమని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఇప్పటికైనా కామారెడ్డి డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ మాట్లాడుతూ ఎవరు ఎంతో వారికి అంత అని ఆనాడు చెప్పలేదా అని తెలుపుతూ శాస్త్రియంగా రాజ్యాంగబద్ధంగా రిజర్వేషన్ల ు అమలుపరిచి జీవో 9 షెడ్యూల్లో చేర్చాలని తెలిపారు. ఇప్పుడు ప్రకటించిన 42% రిజర్వేషన్లతో ఎన్నికలు నిర్వహించకపోతే భారతీయ జనతా పార్టీ తరఫున ప్రజల మధ్య పోరాటాలు నిర్వహిస్తామని వారు ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చంద్రలింగం, బిజెపి ప్రధాన కార్యదర్శి పోమాల నరేష్, ఉపాధ్యక్షుడు వెన్నచేడు రాజు, గాదే మల్లేష్, అన్నసారం శ్రీశైలం, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మహేష్, శక్తి కేంద్ర ఇన్చార్జి బాయికాడి వెంకటేష్, వెంకట్ రాములు, వడ్డే చెన్నయ్య, శివుని చంద్రమౌళి, నరేష్,, పంతుల శివ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

**రేవంత్‌కు చిత్తశుద్ధి లేదు**

**ఆమనగల్లు అక్టోబరు 11 ప్రభాతవార్త :** బిసి వ్యతిరేక పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీ మరోసారి మోసం చేసేందుకు కుట్రలు పన్నిందని మన తెలంగాణ బిసి మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చట్ట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కాకుంటే బీసీల ఆగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం గురికాక తప్పదని ఆయన హెచ్చరించారు. ఆమనగ ల్లు పట్టణంలో శనివారం కొమ్ము శ్రీనివాస్ యాదవ్ బీసీ సంఘాల శ్రేణులతో కలిసి అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహిం చారు.


ఆమనగల్లులో నిరసన తెలుపుతున్న బిసి సంఘాల శ్రేణులు

అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన సీఎం రేవంత్ రెడ్డి పై ఘాటు విమర్శలు చేశారు.

బీసీల పట్ల సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి లేదని అందుకే బీసీల నినాదాన్ని హైకోర్టులో బలంగా వినిపించలేకపోయారని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే బీసీలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే బీసీలను మోసం చేసే అన్ని పార్టీలను భూస్థాపితం చేస్తామని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు.

జనాభా ప్రాతిపదికన బీసీలు అధిక సంఖ్యలో ఉన్న హక్కులు మాత్రం పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హక్కుల సాధన కొరకు బీసీలంతా సంఘటితంగా పోరాడవలసిన సమయం వచ్చిందని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. రాష్ట్రంలో బీసీలు 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యేంతవరకు వెనకడుగు వేసే ప్రసక్తి లేదని తెలిపారు కార్యక్రమంలో కొండల్ యాదవ్ శ్రీనివాస్ మహేష్ తదితరులు ఉన్నారు.


బాధితునికి చెక్కును అందజేస్తున్న ప్రభుకుమార్

## కిడ్నీ బాధితునికి రూ. 20 వేలు సహాయం

**పెద్దేముల్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** ఆపదలో ఆదుకునేందుకు భరోసా కల్పిస్తు యం.ప్రభుకుమార్ తన ఉదారతను చాటుకున్నారు. పెద్దేముల్ మండలం తట్టెపల్లి గ్రామానికి చెందిన యండి.సలీంపాష గత 45 రోజులుగా హైరాబాద్‌లోని గాంధి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. సలీంకు నాలుగు రోజుల క్రితం కిడ్నిలో స్టోన్ వచ్చి కిడ్ని ఇన్ఫెక్షన్ కావడంతో వైద్యులు కిడ్నిని తొలగించారు. ఈ విషయం తెలిసిన యం.ప్రభుకుమార్ ఆసుపత్రి మందుల ఖర్చుల నిమిత్తం సన్‌రైజ్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా యం.ప్రభుకుమార్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వ్యక్తిని ఆదుకోవడమే నిజమైన మనిషి లక్షణమని అన్నారు. సమాజంలో నిరుపేదలను ఆదుకొని మానవత్వాన్ని చాటుకునేందుకు ప్రతిఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## మెడికల్ కళాశాలను తరలించకండి సారూ..

**సిఎం రేవంత్‌రెడ్డికి ఉపాధ్యాయుల వినతి**

**కొడంగల్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లిలో నిర్మాణం చేసే మెడికల్ కళాశాలను ఇతర ప్రాంతానికి తరలించవద్దని పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రభు త్వా నికి విజ్ఞప్తిచేశారు. ఈ మేరకు శనివారం సుమారు 30 మంది ఉపా ధ్యాయులు హైద్రాబాద్‌లోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనకు వితనిపత్రం ఇవ్వాలని ప్రయత్నించారు. ముఖ్యమంత్రి అపా యింట్‌మెంట్ లభించకపోవడంతో సీఎం వ్యక్తిగత కార్యదర్శికి వారు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లా డుతూ కొడంగల్ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే మెడికల్, వెటర్నరీ, నర్సింగ్, ఇంటీగ్రెటెడ్ పాఠశాలలు ఎంతో ముఖ్యమన్నారు. గురుకుల పాఠశాలలు సైతం ఇతర ప్రాంతాలకు తరలించ వద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు వేణుగోపాల్, అబ్దుల్ హాక్, ముత్యప్ప, గోపాల్‌రెడ్డి, నారాయణ, క్రాంతికుమార్.ఆనంద్‌రావు, రమేష్, నర్సింగ్‌నాయక్ తదితరులు ఉన్నారు.


వాహనాలను తనిఖీ చేస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్

## మత్తు పదార్థాల సరఫరాపై నిఘా

**నందిగామ, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** నందిగామ మండల కేంద్రంలో శనివారం సాయంత్రం పాత జాతీయ రహదారిపై సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ నేతృత్వంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. అసాం ఘిక శక్తులు నిషేధాత్మక మత్తు పదార్థాలను సరఫరా చేస్తున్నట్లు సమా చారం తెలిసిన పోలీసులు శాంతి భద్రతల పర్యవేక్షణ దృష్ట వచ్చి పోయే వాహనాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు యాదయ్య, దేవ్ రాజ్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పోషణ మాసం కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

## ఫరూక్ నగర్‌లో పోషకాహార పదార్థాల ప్రదర్శన

**షాద్‌నగర్, అక్టోబరు 11, ప్రభాతవార్త :** ఫరూక్ నగర్‌లో ముస్లిం కమ్యూనిటీ హాల్‌లో ఐసిడిఎస్ అధ్వర్యంలో పోషణ మాసోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ అధికారి విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, తీసుకోవాల్సిన ఆహారం, ఆరోగ్య సంరక్షణపై అంగన్వాడీ టీచర్లకు అవగాహన కల్పించారు. గర్భిణీలు తీసుకోవాల్సిన పోషకహారం, చిన్నపిల్లల అన్నప్రాసన ఆరోగ్య సంరక్షణ వాటి వాటిపై క్లుప్తంగా వివరించారు. అనంతరం ఫెమినా మహిళా మండలి నాయ కురాలు అలియా సుల్తానా ఆధ్వర్యంలో ముస్లిం మహిళలు పోషకాలు గల ఆహార పదార్థాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమం లో ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటమ్మ, ఫెమినా మహిళా మండలి నాయకురాలు అలియా సుల్తానా, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి అబ్జర్వర్‌గా ఎమ్మెల్యే శంకర్ నియామకం

**షాద్‌నగర్, అక్టోబరు 11, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునర్నిర్మాణంలో భాగంగా, భారత జాతీయ కాంగ్రెస్ తెలంగాణలో అన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీలకు (డిసిసిలు) కొత్త అధ్యక్షులను నియమిం చుటకు అబ్జర్వర్‌లను నియమించింది. అందులో భాగంగా జనగాం, మహబూబాబాద్ జిల్లాలకు అబ్జర్వర్‌గా షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ గారు నియమితులయ్యారు. అబ్జర్వర్ లుగా ఒడిశా కు చెందిన మాజీ శాసన సభ్యులు దుబాసి పట్నాయక్,శ్రీకాంత్ యాదవ్, అవేజ్ ఉన్నారు. వారం రోజుల పాటు మండల,తాలూకా,జిల్లా స్థాయిలో పార్టీ శ్రేణులతో సమావేశమై అందరి అభిప్రాయాలను సేకరించి డీసీసీ అధ్యక్ష పదవికి అర్హులైన వారి జాబితాను ఏఐసిసికి సమర్పించనున్నారు.

## విజ్ఞాన్ కళాశాలలో 200 మందికి వైద్యపరీక్షలు

**ఘట్‌కేసర్, అక్టోబర్ 11, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ కొండా పూర్‌లోని విజ్ఞాన్ మహిళా కళాశాలలో శనివారం ఓ డయాగ్నోస్టిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి శ్రీలత, వాలీంటర్ల సౌజన్యంతో ఏర్పాటు చేసిన శిబి రంలో అధ్యాపకులు, సిబ్బందికి వైద్య పరీక్షలు చేశారు. వైద్యులు ఈసీజీ, నేత్రపరీక్ష, దంతపరీక్ష, మధుమేహం, రక్తపోటు పరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేశారు. కొండాపూర్ పరిసరాల్లో ఉన్న ప్రజలకు కూడా వైద్యపరీక్షలు చేయాలని ప్రిన్సిపాల్ కోరారు. ఈకార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావునాయుడు, సంస్థ డైరక్టర్ డాక్టర్ అబ్దుల్‌గపూర్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ స్నేహ, టెక్నిషి యన్ రేణుక, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వెంకట్, ల్యాబ్ ఇంచార్జ సాయి, వివిధ విభాగాలాధిపతులు, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయి నంచి మరింత బలోపేతం చేద్దాం

(మొదటిపేజీ తరువాయి)

నాయకులతో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం, గ్రాస్‌రూట్ స్థాయిలో కమిటీలు ఏర్పాటు, యూత్, మహిళా వింగ్స్ చురుకుదనం, స్థానిక ప్రజా సమస్యల వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో పాల్గొన్న పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పార్టీ పునర్వ్యవస్థీకరణ కార్యక్రమాలకు మద్దతు తెలిపి, మేడ్చల్ కాంగ్రెస్‌ను బలోపేతం చేయడంలో ఈ సమావేశం కొత్త ఉత్సాహాన్ని నింపిందని, భవిష్యత్ కార్యాచరణకు మార్గదర్శకంగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కూన శ్రీశైలం గౌడ్, సుధీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జులు మైనంపల్లి హనుమంత్ రావు, బండి రమేష్, తోటకూర వజ్రేశ్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, కోలన్ హనుమంత్ రెడ్డి, శ్రీరంగం, భూపతి రెడ్డి, నక్క ప్రభాకర్, విజయ రెడ్డి పాల్గొన్నారు.



## విద్యార్థులు క్రీడారంగాలలో రాణించాలి : ఎంఈఓ

**-ప్రతిభ కనబర్చిన విద్యార్థులు బహుమతులు ప్రదానం**

**అత్తాపూర్ అక్టోబరు 11, ప్రభాతవార్త :** విద్యార్థులు చదువుతోపాటు క్రీడారంగాలలో రాణించాలని క్రీడాలు మానసికోల్లాసాన్ని ఇస్తాయని ఎంఈఓ శంకర్ రాథోడ్ పేర్కొన్నారు.రాజేంద్రనగర్ మండల స్థాయిలో నిర్వహించిన ఎస్‌జిఎఫ్ అండర్ 14 బాలురు,బాలికలు,అండర్ 17 బాలురు,బాలికలు టోర్నమెంట్ శనివారం ఘనంగా ముగిసింది.శివరాంపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మూడురోజుల పాటు సాగిన వాలిబాల్,కబడ్డి,ఖోఖో పోటీలలో గెలుపొందిన జట్లకు జిహెచ్ఎం భూక్య శ్రీను నాయక్,ఆదర్శ విద్యాలయ చైర్మన్ శ్రావణ్ కుమార్,పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ పడమటి శ్రీధర్ రెడ్డి,జోనల్ స్థాయి సెక్రటరి గాంగ్య నాయక్‌లతో కలిసి ఎంఈఓ శంకర్ రాథోడ్ బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ముఖ్యమేనని, విద్యాభివృద్ధిలో క్రీడలు భాగస్వామ్యమేనని,క్రీడల్లో రాణించే వారికి భవిష్యత్తు బంగారు బాటని పేర్కొన్నారు. క్రీడలలో పాల్గొని మంచి ప్రతిభ కనబర్చిన విద్యార్థులను జోనల్ స్థాయికి ఎంపిక చేయడం జరిగిందని జోనల్ స్థాయి పోటీలు ఆదివారం (నేడు) శివరాంపల్లి జడ్పిహెస్ స్కూల్‌లో జరుగుతాయని జోనల్ స్థాయి సెక్రటరి గాంగ్య నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పిఆర్‌టియు అధ్యక్షుడు కడుమూరి సుదర్శన్,ఎస్‌టియు అధ్యక్షుడు కామిశెట్టి వెంకటయ్య, యుటిఎఫ్ అధ్యక్షుడు యాదగిరి,ఎస్‌టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనార్ధన చారి, పిడిలు జ్యోతి, రంగారెడ్డి, బాలస్వామిరెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## కలసికట్టుగా బిజెపిని బలోపేతం చేయాలి

**బేగంబజార్, అక్టోబర్ 11ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ స్థాయి నుంచి బిజెపిని మరింత బలోపేతం చేయాల్సిన భాద్యత కార్యకర్తలు,నాయకులపై ఎంతైనా ఉందని నూతనంగా బిజెపిప్రధాన కార్యదర్శిగా పదవి భాద్యతలు చేపట్టిన డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు అన్నారు.ఈమేరకు ఆయనతెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ఇచ్చిన పదవి భాద్యతలను చేపట్టారు. ఈసందర్భంగా గ్రేటం హైదరాబాద్ బిజెపి ఫ్లోర్ లీడర్ గొంటి శంకర్‌యాదవ్ భారీ గజమా లతో గౌతమ్‌రావును సన్మానించారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకు లు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఈవిఎం గోడౌన్‌లో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి తనిఖీ

**అత్తాపూర్ అక్టోబరు11, ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో ప్రాంగణంలో ఉన్న ఈవిఎం గోడౌన్‌ను శనివారం తహసీల్దార్ రాములుతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి పరిశీలించారు.సాధారణ తనిఖీల ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు.ఈవిఎం గోడౌన్‌కు వేసిన సీళ్లను పరిశీలించి బ్యాలెట్ ,కంట్రోల్ యూనిట్లు,వివి ప్యాట్లు,ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు.గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## మానవ సేవలో అఫ్జల్‌గంజ్ పోలీసులు

**అఫ్జల్‌గంజ్, అక్టోబర్ 11ప్రభాతావార్త:**

అనునిత్యం కత్తి మీద సాము చేసే పోలీసు విభాగంలో విధులను నిర్వహిస్తునే, మానవ సేవయే,మాధవ సేవా అనే నమ్మకంతో అఫ్జల్ గంజ్ పోలీసులు ఫుట్‌పాత్‌లపై నిద్రస్తున్న నలుగురు పురుష్యులు,ఒక మహిళా వివరాలను సేకరించి చౌటుప్పల్‌లోని అమ్మ,నాన్నఅనాథ స్వచ్ఛంద సంస్థకు తరలించారు.ఈస్ట్‌జోన్ డిసిపి బాలస్వామి, సుల్తా న్‌బజార్ ఎసిపి ఎం.మట్టయ్యల పర్యవేక్షణలో అఫ్జల్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ రవినూనవత్ నేతృత్వంలో పోలీసు సిబ్బందినలుగురు పురుష్యులతో పాటు మహిళాను అమ్మ,నాన్న అనాథ ఆశ్రమం నిర్వాహకులకు అప్ప గించారు.ఇన్‌స్పెక్టర్ రవి మాట్లాడుతూ సమాజంలో మానవ విలువలు నశించి పోతున్నాయన్నారు.అందరుఉండి కూడా కుటుంబంలోని తల్లి దండ్రులకు రెండు పుటాల భోజనం పెట్టకుండా ఇంటి నుంచి గెంట వేస్తున్నారన్నారు.ఫుట్‌పాత్‌పై ఉండి జీవించే కన్న అమ్మ,నాన్న ఆశ్రమానికి తరలిస్తే వారికి సమయానికి భోజనం దొరుకుతుందని ఆలోచనతో అక్కడి తీసుకువెళ్లి అప్పగించినట్లు చెప్పారు. నిర్వాహకు లు ఎంతో సంతోషంతో వారిని ఆశ్రమంలో చేర్చుకున్నట్లు తెలిపారు. ఫుట్‌పాత్‌లపై జీవించుకు ఉండటం మూలంగా వారి జీవితాలకు భరోసా లేకుండా పోతుందనే ఆలోచనతో డిసిపి,ఎసిపి దృష్టికి తీసుకు వెళ్లి వారి ఆదేశాల మేరకు వారిని చౌటుప్పల్‌లోని అమ్మ,నాన్న అనా థ ఆశ్రమానికి తీసుకు వెళ్లిఅప్పగించం జరిగిందన్నారు.అందుకు డిసిపి బాలస్వామి,ఎసిపి మట్టయ్యలు పోలీసుల పనితీరును అభినందించారు.

## టీచర్‌కు సైబర్ మోసం

**హైదరాబాద్, అక్టోబరు11, ప్రభాతవార్త :** ఆర్బీఐ, ఏఐ ద్వారా సిఫారస్ చేసిన స్టాక్స్‌ను కొని అధిక లాభాలు ఇప్పిస్తామంటూ నమ్మించి ఓ ప్రైవేట్ ఉపాధ్యాయురాలికి సైబర్‌నేరగాళ్లు రూ. 26.5 లక్షలు బురిడీ కొట్టించారు. మీర్‌పేట్ ప్రాంతానికి చెందిన బాధితురాలి వాట్సాప్‌కు వచ్చిన లింక్‌ను క్లిక్ చేయడంతో పేటీఎం స్టాక్స్ పేటీఎం మనీ క్యూఐ బీ ట్రేడింగ్ కంపెనీ లైట్ ఆఫ్ నాలెడ్జ్ పేరుతో ఒక వాట్సాప్ గ్రూప్‌లో నెంబర్ యాడ్ అయ్యింది. గ్రూప్ అడ్మిన్‌గా యశశ్విని జిందాల్ అనే పేరుతో ఒక మహిళా ఫోన్ చేసింది. మీకు ట్రేడింగ్‌లో ఎలాంటి సహా యం కావాలన్నా మేం చేస్తామంటూ సూచనలు చేసింది. తమ కస్టమ ర్ కేర్ నెంబర్లు ఉన్నాయంటూ మూడు నెంబర్లను పంపించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## గురుకుల్ అభివృద్ధికి బాసట

(మొదటిపేజీ తరువాయి)

హైస్కూల్‌లో విద్యార్థుల సంఖ్య తగ్గినందున వారికి టిసి ఇచ్చి ఉపాధ్యాయులు మరో స్కూల్‌కు వెళ్లేందుకు ప్రయత్నించడం సరికాదని ఆయన అన్నారు. కరస్పాండెంట్, విద్యాధికారులు పట్టించుకోకపోవడంతో గురుకుల్‌లో విద్యాభోధన సరిగా జరగడం లేదన్నారు. గతంలో విద్యావాలీంటర్లను నియమిస్తే వద్దని పంపించి వేశారని, స్కూల్ మూసి వేసే కుట్రను ఎదుర్కొంటామని ఆయన స్పష్టం చేశారు. మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గురుకుల్ కోసం నిధులు ఇస్తుందని మంత్రి శ్రీధర్‌బాబు, మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఇంచార్జ్ వజ్రేశ్‌యాదవ్‌ల ద్వారా ఇంకా అవసరమైన అభివృద్ధి పనులు చేయిస్తామన్నారు. రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖను కలిసి గురుకుల్‌ను సందర్శించాలని కోరామని ఎండోమెంట్ ఆధీనంలో ఉన్న గురుకుల్ నిర్వహణపై, ఆస్తుల పరిరక్షణపై మంత్రుల దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరక్టర్ చిల్కూరి మచ్చేంధర్‌రెడ్డి, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మున్సిపల్ ప్రదానకార్యదర్శి బర్ల రాధాకృష్ణ, మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, కొరుబోతు నాగరాజు, బర్ల దేవేందర్, మెట్టు రమేశ్, కీసరగుట్ట మాజీ డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు గాజుల వీరేందర్‌యాదవ్, మైనారిటీసెల్ అధ్యక్షులు ఎం.ఎ.ఫారూఖ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు కేశవపట్నం అంజనేయులు, శశధరణ్, గోరకంటి రవీందర్, నాగభూషణం, వేముల గోవర్ధన్‌గౌడ్, మానుక కుమార్, దంతాల అనిల్‌కుమార్, రాజబోయిన రాంచందర్‌యాదవ్, సార శ్రీనివాస్‌గౌడ్, శివరాత్రి సురేశ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి అంతస్తులు

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నతాధికారుల వరకు చేరుతున్నాయని ఒక సీనియర్ ఉద్యోగి వెల్లడించాడు.

ఇంత జరుగుతున్నా గుండ్లపోచంపల్లిలో ఇప్పటి వరకు విజిలెన్స్ లేదా ఏదైనా ఇంటర్నల్ విచారణ జరిగిన దాఖలాలు లేవు. దీంతో అక్రమార్కులకు ఆడిందే ఆటగా ఉంది. సుమారు ఆరు సంవత్సరాల క్రితం పంచాయతీ స్థాయిలో ఉన్నప్పుడు.. ఒక అధికారి అవినీతి ఆరోపణలతో పట్టుబడ్డాడు.

చట్టం ప్రకారం అక్రమ నిర్మాణాలపై మూడు రోజుల్లో కూల్చివేత చర్యలు, 25 వేల రూపాయల జరిమానా విధించాల్సి ఉంటుంది. కానీ గుండ్లపోచంపల్లిలో ఈ చట్టం కాగితాలపైనే మిగిలిపోయింది. ఎల్‌ఆర్ఎస్ లేకుండా నిర్మాణాలు జరిగినా వాటిని అధికారులు రెగ్యులర్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మేల్కొని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతిపై విచారణ జరిపి, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్‌తో పాటు సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**చర్యలు తీసుకుంటాం : మున్సిపల్ కమిషనర్**

మున్సిపాలిటిలో అక్రమ కట్టడాలు కొనసాగితే చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ తెలిపారు. తాను నెల రోజుల క్రితమే బాధ్యతలు చేపట్టానని.. ఇప్పటికే పలు అక్రమ కట్టడాలకు నోటీసులు జారి చేశామని చెప్పారు. త్వరలోనే మున్సిపాలిటీ మొత్తంలో ఉన్న అక్రమ కట్టడాలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనుమతులకు అనుగుణంగా, నిబంధనలకు లోబడి నిర్మాణాలు చేపట్టాలన్నారు.


అనుమతులు తీసుకోకుండా కడుతున్న ఇల్లు

## వాలీబాల్ విజేతలకు ఘన సన్మానం

**యాచారం, అక్టోబరు 11, ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని నందివనపర్తి ఉన్నత పాఠశాలలో వాలీబాల్ టోర్నమెంట్లో సత్తా చాటిన విద్యార్థులను శాలువలతో శనివారం ఘనంగా సన్మానించారు. జోనల్ లెవెల్ వాలీ బాల్ అండర్ 14లో నందివనపర్తి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2వ స్థానం కైవసం చేసుకున్న సందర్భంగా విద్యార్థులకు, పిఈటీ శ్రీనివాస్‌కు, ఉపాధ్యాయులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగరి లింగం ఆధ్వర్యంలో సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లింగం మాట్లా డుతూ...క్రీడలు శారీరక దారుఢ్యం పెంపొందిస్తూ మానసిక ఉల్లాసానికి కారణం అవుతుందన్నారు. క్రీడల్లో రాణించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర స్థాయి, దేశ స్థాయి క్రీడల్లో సైతం ప్రతిభ కనబర్చాలని వివరించారు. విద్యార్థులకు ప్రోత్సాహిస్తున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. జోనల్ లెవెల్‌లో జరిగిన ఆటల పోటీలలో వాలిబాల్ అండర్ 14 విభాగం లో 46 టీం లు పోటీపడగా అందులో నందివనపర్తి పాఠశాల విద్యా ర్థులు 2 స్థానం కైవసం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. నందివనపర్తి స్కూల్ విద్యార్థులు ఆనాటి నుంచి చదువులో, ఆట పాటల్లో ముందుంటారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు కిషన్ నాయక్, వెంకటేశ్వర్లు, పి ఈ టీ శ్రీనివాస్,రమేష్ గ్రామస్తులు కొండాపురం శివ కుమార్, పంది దశరథ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.


డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న నాయకులు

## రూ.8 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి

**మంచాల, అక్టోబరు 11 ప్రభాతవార్త :** మంచాల మండలం నోముల గ్రామంలో ప్రజాపాలన అభివృద్ధిలో భాగంగా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో డి.ఎం.ఎఫ్ నుండి మంజూరైన 8లక్షల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పల్లాటి రవీందర్, మాజీ సర్పంచ్ మేడ మల్లేష్, మండల సీనియర్ నాయకులు ప్రేమకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పల్లాటి భాస్కర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పల్నాటి జంగయ్య, గంట కృష్ణ, ఎం.డి రియాజ్, యూత్ అధ్యక్షులు మాదర మోని హరీష్, సీనియర్ నాయకులు పాశం వెంకటేష్, కందకట్ల జయపాల్ రెడ్డి, ఎంపల తిరుమల్ రెడ్డి, కసరమోని రాజేష్ రాజేష్ యాదవ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భట్టు కిషన్‌రెడ్డి దంపతులు

## తుల్జాభవాని ఆలయంలో వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

**మాడ్గుల, అక్టోబరు11, ప్రభాతవార్త:** మండలంలోని కొల్కులపల్లి గ్రామ పంచాయతి పరిధిలోని రాజీవ్ నగర్ తాండలో నూతనంగా నిర్మించిన తుల్జాభవాని ఆలయంలో విగ్రహ పతిష్ఠ పూజలు కొనసాగు తున్నాయి. శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలలు, యండప పూజలు, మూల మంత్ర హోమా దులు, ఫలపుష్ప శయాధివాసనము వంటి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమన్‌గల్లు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్, కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి దంపతులు పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్స వాలలో భాగంగా ఆదివారం నిర్వహించే తుల్జా భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపనోత్స వాలలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.


పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్న భక్తులు

## హకీంపేట్‌లో ఆధ్యాత్మిక సందడి

### మల్లికార్జునస్వామి వార్షికోత్సవానికి తరలివచ్చిన భక్తులు

**దుద్యాల్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని హకీంపేట్ గ్రామంలో భక్తి పరవశం నిండుకుంది. గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం నిర్మించి ఐదు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఐదవ వార్షికోత్స వం వేడుకలు శనివారం అంగరంగ వైభోవంగా ప్రారంభమ య్యాయి. ఈ వేడుకలు రెండు రోజులుగా సాగ ున్నట్లు గ్రామస్తులు తెలిపారు. దేవాయంలో దేవతా విగ్రహాలు, ధ్వజ స్తంభం ప్రతిష్ఠించనున్నారు. అందులో బాగంగానే ప్రతిష్ఠాపన కోసం తీసుకువచ్చిన దేవతా విగ్రహాల ను శుక్రవారం రాత్రి గ్రామంలో ఊరేంచారు. శనివారం ఆలయంలో గణపతి గౌరీ పూజ, గోపూజ, ఆబండ దీపారాధన, పుణ్యాహవాచనం, యాగశాల ప్రవేశం, రుత్విగ్వరణము, ధ్వజ స్థంబం మరియు నవగ్రహ విగ్రహాలకు ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. గ్రామానికి చెందిన ముఖ్య నాయకుడు గజ్జెల నర్సింహా రెడ్డి కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తుల సహకారంతో విగ్ర హాలు ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ప్రతి కుటుంబంలో గ్రామానికి చెందిన ఆడపడ చులు అందరు ఈ వేడుకలు చూడడానికి గ్రామానికి చేరుకోవడంతో సందడి నెలకొంది. అలాగే ఆదివారం నవగ్రహాలు, ధ్వజస్తంభం, వీరభద్రేశ్వర స్వామి, రేణుక చార్య మాతల విగ్రహాల ప్రతిష్టపన కార్యక్రమం ఉంటుందని గ్రామసులు తెలిపారు. రెండు రోజులు శ్రీ మల్లికార్జున స్వామి ఐదవ వార్షి కోత్స వ వేడుకలు జరుగుతుండడంతో రోజంత పూజలు..రాత్రి వేళ్లలో భజనలు కొనసాగుతున్నాయి. దీంతో గ్రామంలో భక్తి పరవశం నెలకొంది. ఈ వేడుకల్లో గ్రామస్తులు, మహిళలు, యువతి యువ కులు తదితరులు పాల్గొన్నారు.

## వివాదాస్పద స్థలంలో గోడకడుతున్నాడని కొడవలితో దాడి

**మొయినాబాద్, అక్టోబరు 11 : ప్రభాతవార్త :** స్థలం వివాదాన్ని పురస్కరించుకుని వేటకొడవలితో దాడికి పాల్పడిన ఉదంతం మొయినాబాద్ పోలీస్‌స్టేషన్‌లో చోటుచేసుకుంది. సిఐ పవన్‌కుమార్‌రెడ్డి కథనం ప్రక్రారం.. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటిలోని సురంగల్‌లో రెండు కుటుంబాల మధ్య 250 గజాల స్థలానికి సబంధించి వివాదం నడుస్తోంది. రామగళ్ళ ప్రసాద్ ఆ స్థలానికి గోడ నిర్మిస్తుండగా రామగళ్ళ శ్యామ్ అడ్డుకున్నాడు. దీంతో ఆగ్రహించిన ప్రసాద్ వేట కొడవలితో శ్యామ్‌పై దాడికి దిగాడు. తీవ్రంగా గాయపడిన బాధితుడిని స్థానికులు వెంటనే జెబిఐఈటి మెడికల్ ఆసుపత్రికి తరలించారు. శ్యామ్ భార్య అనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నామని, నిందుతుని కోసం గాలిస్తున్నామని వివర్రించారు.

## బాలింతలు, గర్భిణీల కోసం పోషణ అభియాన్

**షాద్‌నగర్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** షాద్‌నగర్ పట్టణం నెహ్రూ కాలనీలో ఉన్న అంగన్వాడి స్కూలులో పోషణ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. బాలింతలు, గర్భిణిలకు హెల్త్ ఎడ్యుకేటర్ జె శ్రీనివాసులు పోషకాహారం యొక్క ఉపయోగాలు గురించి తెలియజేశారు. పండ్లు మరియు కూరగాయలు విటమిన్‌లను, మినర ల్స్ ను, యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయని చెప్పా రు. చిరు ధాన్యాలు ఫైబర్ శక్తిని అందిస్తాయని, ప్రోటీన్లు కండరాల పెరుగుదలకు దోహదపడ తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగ న్వాడి సూపర్వైజర్ వెంకటమ్మ, అంగన్వాడి టీచర్ పద్మ, ఆయా కళావతి, ఏఎన్ఎం విజయలక్ష్మి ్మ, ఆశాలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జె శ్రీనివాసులు

## రోడ్డెక్కాలంటే ట్రాఫిక్ నరకం..!

**హైదరాబాద్,అక్టోబరు11, ప్రభాతవార్త :** నగరంలోని వాహనదా రుల రాకపోకలు అస హనాన్ని తెప్పి స్తుంది. నడిరోడ్డుపై గంటలపా టు వేచి ఉండడంతో తీ వ్ర ఇబ్బందులు పడుతు న్నారు. దీంతో ట్రాఫిక్ ప్రాంతాల్లో పరిసరా ప్రాంతాల గల్లీలో నుంచి వెళ్లిపోతున్నారు. శనివారం బంజారాహిల్స్ అగ్రసేన్ మహారాజ్ క్రాస్‌రోడ్డులో ఫుల్ ట్రాఫిక్‌జాం ఏర్పడింది. వాహనాలను చూస్తే ఎందుకు వచ్చాము రా అనే అనక మానదు. అంతటి నరకం వాహనదారులు ఎదుర్కొన్నారు. ట్రాఫిక్ పోలీసులు ఉన్న ఎం చేయలేని పరిస్థితి.

# నిఘా కెమెరాలు లేకపోతే చర్యలు తీసుకుంటాం

### వ్యాపార సంస్థలకు పోలీసుల హెచ్చరిక

**కుల్కచర్ల, అక్టోబర్ 11 ప్రభాతవార్త:** ప్రతి వ్యాపార సంస్థలు సిసి టివిలు ఏర్పాటు చేసుకోవాలని కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్ సూచించారు. శనివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నేరాల అదుపునకు, దర్యాప్తు వేగవంతం చేయడానికి సిసి కెమెరాలు విశేషంగా దోహద పడతాయని తెలిపారు. కిరాణా షాపులు, మెడికల్ షాపులు, హార్డ్వేర్ దుకాణాలు, బేకరీలు, పెట్రోల్ బంకులు, బార్లు, బ్యాంకింగ్ మరియు ఇతర వాణిజ్య సంస్థలకు సంబధించి దుకాణం లోపలి భాగంలోను. ప్రవేశద్వారం వద్ద.. కౌంటర్ వద్ద.. సరుకు నిల్వ ఉంచే గద్దుల్లోనూ క్షుణ్ణంగా కనిపించేలా వీటిని ఏర్పాటు చేసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా దుకాణం వెలుపలి భాగంలో రోడ్డుపై దృశ్యం పార్కింగ్ ప్రదేశాలు చుట్టుపక్కల ప్రాంతాలు కనిపించేలా ఏర్పాటు చేసుకొనాలని సూచించారు. సిసి టివిల ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలు, ఆస్తి సంబంధిత నేరాలు, ఇతర నేరాల ు నివారించడమే కాకుండా నేరస్తుల ను గుర్తించడంలో సులభతరం అవుతుందని సూచించారు. తెలంగాణ పోలీస్ చట్టం 2013 సెక్షన్ 30 ప్రకారం ప్రజలు, వ్యాపార యజమా ులు పోలీసు శాఖ వారు ఇచ్చే భద్రతా సూచనల ు తప్పకుండా పాటించాలన్నారు. తెలంగాణ పబ్లిక్ సేఫ్టీ


చౌడపూర్‌లో ఫర్టిలైజర్ షాప్‌నకు సిసి కెమెరా అనుమతి పత్రాన్ని అందజేస్తున్న పోలీసులు

ఎన్ఫోర్స్మెంట్ యాక్ట్ 2013 ప్రకారం కొన్ని స్థావరాలు సిసి టివిలు ఏర్పాటు చేసి కనీసం 30 రోజులపాటు వీడియో పుటేజీని భద్రపరచాలని తెలిపారు. ప్రతి వ్యాపార సంస్థ యజమాని ఈ నోటీసు జారీ అయిన 15 రోజుల్లోపు సిసి కెమెరాలు ఏర్పాటు చేసి కుల్కచర్ల పోలీస్ స్టేషన్‌కు నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ ఉత్తర్వులు అమలు చేయని వ్యాపారులపై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ప్రజల భద్రత కోసం ప్రజల సహకారం కోసం అత్యంత అవసర, భద్రతతో కూడిన ప్రశాంతమైన కుల్కచర్ల మండలాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# పారదర్శక పాలన కోసమే స.హ చట్టం

### అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్

**శామీర్‌పేట, అక్టోబరు 11, ప్రభాతవార్త :** ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శక పాలన కోసం ప్రభుత్వం సమాచార హక్కు చట్టం-2005ను తీసుకవచ్చిందని అలియాబాద్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ తెలిపారు. శనివారం శామీర్‌పేట మండలం అలియాబాద్ మున్సిపల్ కార్యాలయం వద్ద సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగ కమిషనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయం నుంచి ఏదైనా సమాచారం కావాలంటే రూ.10 చెల్లించి 30రోజుల్లోగా సమాచారం ఇవ్వనున్నట్లు, ఇవ్వనిచో మొదటి అప్పిలేట్ అథారిటీకి ధరఖాస్తు చేయాలని, మొదటి అప్పిలేట్ అథారిటీ సమాచారం ఇస్తారని అన్నారు. ఈ గడువు ముగిసినచో రాష్ట్ర సమాచార కమిషన్‌లో అప్పీల్‌లోకి వెళ్లవచ్చని ఆయన తెలియజేశారు. అవసరం ఉన్న వారు సమాచార హక్కు


సదస్సులో మాట్లాడుతున్న కమిషనర్ చంద్రశేఖర్ తదితరులు

చట్టంను సద్వినియోగం చేసుకోవచ్చని ఆయన ప్రజలకు సూచించారు.
ఈ కార్యక్రమంలో ఇంచార్జి శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, బిల్‌కలెక్టర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌పై దాడి అనాగరికం

### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు నరసింహ మాదిగ

**షాద్‌నగర్, అక్టోబరు 11, ప్రభాతవార్త :** మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ దాడి ఘటనను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని దాడి చేసిన అడ్వకేట్ రాకేష్ కిషోర్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని, ఈ ఘటన వెనుక ఉన్న శక్తులను గుర్తించి కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 13న కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన ను విజయవంతం కోసం ఫరూఖ్ నగర్ ఎమ్మార్పీఎస్ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ ఫరూఖ్ నగర్ అధ్యక్షులు జోగు నాగ భూషణ్ మాదిగ అధ్యక్షత వహించగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ళ నరసింహ మాదిగ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని అందులో భాగంగా ఈనెల 13 ఛలో కలెక్టరేట్ ముందు బాలి నల్లజెండాలతో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన చేయాలని విజ్ఞప్తి చేశారు సుప్రీంకోర్టులో విధుల్లో ఉన్న చీఫ్ జస్టిస్ పై దాడికి దిగడం న్యాయవ్యవస్థ మీద జరిగిన దాడిగా, దేశ ప్రజాస్వామ్య స్ఫూర్తిపై, రాజ్యాంగంపై జరిగిన దాడిగా భావించి కేంద్రం లోతైన విచారణకు ఆదేశించాలని,


మాట్లాడుతున్న నరసింహ మాదిగ

వారిని గుర్తించి శిక్షి ంచేంత వరకు మా నిరసన ఆందోళన కార్యక్రమాలు కొనసాగుతూనే ఉంటాయని హెచ్చరిస్తున్నాం..13 న కలెక్టరేట్ ముందు జరిగే భారీ నిరసన నల్లా జండాల తో ప్రదర్శన కు రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలం నుంచి వందమందికి తగ్గకుండా కలెక్టరేట్ కార్యాలయనికి తరలి రావాలని విజ్ఞప్తి చేస్తున్నాం ,ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఫరూఖ్ నగర్ నగర్ మండలం అధ్యక్షులు నాగ భూషణం మాదిగ, విట్యాల యాదగిరి మాదిగ నాగార్కుంట మహేందర్ మాదిగ, జోగు నరేష్ మాదిగ, దూసకంటి బన్నీ మాదిగ, అగిర్యాల హరీష్ మాదిగ ఎర్రోళ్ల సురేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# భావవ్యక్తీకరణ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

**షాద్‌నగర్, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** పట్టణంలోని నారాయణ పాఠశాలలో శనివారం మాస్టర్ ఓరేటర్ కాంటెస్ట్ నిర్వహించారు. ఈ కాంటెస్ట్ మహబూబ్ నగర్ జోనల్ లెవెల్‌లో వనపర్తి, షాద్‌నగర్ విద్యార్థుల మధ్య జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫరూక్నగర్ మండల విద్యాశాఖ అధికారి టి. మనోహర్ హాజరయ్యారు. గౌరవ అతిధులు నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ జి.ఎం. కె. గోపాల్ రెడ్డి, డీ.జీ.ఎం. డి. వెంకట రమణా రెడ్డి, ఏ.జీ.ఎం. ఆర్. వెంకట్ రెడ్డి, జ్యూరీ సభ్యులు శ్రీకాంత్, మచ్చెందర్, స్వాతి, గౌతమి పాల్గొన్నారు. ఆరవ తరగతి విద్యార్థిని తన సాంస్కృతిక నృత్యంతో అందరికి ఆహ్వానం పలికింది. మండల విద్యాశాఖ అధికారి మనోహర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాల వల్ల వారి యొక్క భావవ్యక్తీకరణ నైపుణ్యం మెరుగుపడుతుందని అలాగే భాషా నైపుణ్యం,


ఆరేటర్ కాంటెస్ట్‌లో పాల్గొన్న ఎంఈఓ

ఆత్మవిశ్వాసం, సమయపాలన మొదలైనవి అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు అభివృద్ధి చెందే విధంగా ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.


వీరశైవ మహిళా సమాజ నూతన కమిటీ సమావేశ దృశ్యం

## వీరశైవ మహిళా కమిటీ అధ్యక్షురాలిగా వినీత

**షాద్‌నగర్, అక్టోబరు 11, ప్రభాతవార్త :** షాద్ నగర్ వీరశైవ మహిళ సమాజ నూతన కమిటీని వీరశైవ మహిళలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షురాలిగా పట్వారి వినీత ( స్వప్న), గౌరవ అధ్యక్షురాలిగా దేవి ప్రసన్నాంబిక, ఉపాధ్యక్షురాలుగా కాట వనజ, ప్రధాన కార్యదర్శిగా పత్తిగిరి మాధవి, సహాయ కార్యదర్శులుగా కడియాల శార్వాణి, కార్యనిర్వహణ సభ్యులుగా అగునూరు విశాల, బొబ్బిలి సంధ్య, సహాయ కార్య నిర్వహణ సభ్యులుగా ఆకుల నిర్మల,రెట్టికల్ మీనా, పొగాకు శైలజ, రెట్టికల్ లావణ్య, ఆకుల సరిత, మిరియానం హరిత, లక్కాకుల సంధ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షురాలు వినిత మాట్లాడుతూ వీరశైవ సమాజ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవిని అప్పజెప్పినందుకు సమాజ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అవమాన భారంతో మహిళ మృతి

**మర్పల్లి, అక్టోబరు 11, ప్రభాతవార్త :** చేతబడి చేసిందనంటూ నిందలు వేయడంతో మనస్థాపానికి గురై ఓ మహిళ శనివారం బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన మండలకేంద్రంలో చోటు చేసుకుంది.
మర్పల్లి యస్.ఐ రహూఫ్ తెలిపిన వివరాల ప్రకారం.. మర్పల్లికి చెందిన మందమీది లక్ష్మి ఇటీవల మృతి చెందింది. ఆమె మృతికి కారణం దొబ్బల నర్సమ్మ (55)అని చేతబడి చేసిందని మృతురాలి భర్త, ఇతర బంధువులు నిందిచారు. కులం పేరుతో దూషించడంతో తీవ్ర మనస్తాపానికి గురైన నర్సమ్మ చెన్నారెడ్డి బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి కుమారుడు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు డియస్పీ శ్రీనివాస్‌రెడ్డి, సిఐ జి.వెంకట్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని యస్.ఐ తెలిపారు.


దరఖాస్తులను పరిశీలిస్తున్న తహశీల్దార్ రజిని

## సాదాబైనామా దరఖాస్తులపై దృష్టి పెట్టండి

**ఘట్‌కేసర్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** సాదాబైనామా దరఖాస్తుల్లో ఏలాంటి తప్పులు దొర్లకుండా పకడ్బందీగా పరిశీలించాలని ఘట్‌కేసర్ తహశీల్దార్ డిఎస్.రజిని సిబ్బందికి సూచించారు. ఘట్‌కేసర్ తహశీల్ కార్యాలయ ఆవరణలో శనివారం 2020 సంవత్సరంలో వచ్చిన 107 సాదాబైనామా దరఖాస్తులను ఆమె పరిశీలించారు. ఇటీవల హైకోర్టు సాదాబైనామాపై స్టే కొట్టివేయడంతో ప్రక్రియను రెవెన్యూ అధికారులు వేగవంతం చేశారు. ఈసందర్భంగా ఘట్‌కేసర్ మండలంలో దరఖాస్తు చేసుకున్న 107 మందికి నోటీసులు జారీ చేశారు. సాదాబైనామా పేపర్‌తో పాటు అమ్మినవారి, కొనుగోలు చేసిన వారి ఆధారాల రికార్డులను పరిశీలించి అమ్మినవాని నుంచి సమ్మతి (కన్సెంట్) పత్రాన్ని తీసుకున్నారు. మండలంలో సాదాబైనామాపై ఎక్కువగా అంకుశాపూర్‌లో 42, అవుషాపూర్ 22, ఎదులాబాద్ 20, కొర్రెములలో 34, ప్రతాపసింగారం 26 ర చొప్పున ధరఖాస్తులు అందాయని తహశీల్దార్ రజిని తెలిపారు. నాయబ్ తహశీల్దార్ రాజేందర్, జీపీవోలు పాల్గొన్నారు.

## పల్స్‌పోలియోను విజయవంతం చేయండి

### డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ వి విజయలక్ష్మి

**షాద్‌నగర్, అక్టోబరు 11, ప్రభాతవార్త :** షాద్ నగర్ నియోజకవర్గంలో ఈ నెల 12న సబ్ నేషనల్ ఇమ్యు నైజేషన్ దినోత్సవంలో భాగంగా నిర్వహించే పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి కోరారు. రాష్ట్రంలో ఐదు జిల్లాల్లో రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, సంగారెడ్డి, హనుమ కొండలో నిర్వహిస్తున్నారు అని, అందుకుగాను షాద్‌నగర్ డివిజన్లో అన్ని మండలాలలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించే పల్స్ పోలియో ప్రోగ్రామ్లకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందని వివరించారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను తరిమి కొట్టడం ఖాయం

**కేశంపేట, అక్టోబరు 11, ప్రభాతవార్త :** సర్పంచులు లేక గ్రామాలలో పరిపాలన కుంటుపడుతుందని బిజెపి మాజీ వైస్ ఎంపీపీ పసుల నరసింహ యాదవ్ అన్నారు. గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు జరగక, రాష్ట్ర ప్రభుత్వం నుండి గ్రామపంచాయతీలకు నిధులు లేక గత రెండు సంవత్సరాలుగా గ్రామపంచాయతీలో పరిస్థితి అధ్వాన్నంగా మారిందన్నారు. చివరకు గ్రామపంచాయతీలో చెత్తను డంపింగ్ యార్డులో వేయడానికి ట్రాక్టర్లలో డీజిల్ లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు గ్రామలలో ప్రజలు తీవ్ర అసంతృప్తి చెందుతున్నారని, ప్రభుత్వంపై పూర్తిగా నమ్మకం కోల్పోయారని అన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి పెరగడంతో ఎన్నికలు జరుపుతామని చెప్పి నోటిఫికేషన్‌ల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నరని, బీసీ రిజర్వేషన్ల పేరిట ప్రజలను అయోమయంలో పడేశారని పేర్కొన్నారు. ఎప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు జరిపిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గ్రామాలలో తరిమికొట్టే పరిస్థితి ఉందని నరసింహ యాదవ్ అన్నారు.



సెల్‌ఫోన్‌ను అప్పగిస్తున్న ఎస్ఐ

## పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

**ధారూరు, అక్టోబరు 11 ప్రభాతవార్త:** ధారూర్ మండల పరిధిలోని నాగసమందర్ గ్రామానికి చెందిన మల్లప్ప సెల్‌ఫోన్ చోరీ కాగా బాధితులు ధారూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీఈఐఆర్ యాప్ ు ఉపయోగించి సెల్‌ఫోన్‌ల ు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అట్టి సెల్‌ఫోన్‌ల ు ఎస్ఐ సున్నం రాఘవేందర్ శనివారం బాధితుడుకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతికత ు వినియోగించి పోగొటుకున్న ఫోన్ల ు గుర్తించవచ్చు అని, దీనివల్ల వ్యక్తిగత సమాచార భద్రత కూడా ఉంటుందన్నారు. కానిస్టేబుల్ కృష్ణ ఉన్నారు.


అవగాహన శిబిరంలో పాల్గొన్న మూడుచింతలపల్లి మండల రైతులు

## కేంద్ర పథకాలపై రైతులకు అవగాహన

**శామీర్‌పేట, అక్టోబరు 11, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆవిష్కరణలు చేసిన కార్యక్రమాన్ని టివి ప్రత్యక్ష ప్రసారం ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించారు. దీనికి ముందుగా కేంద్ర ప్రభుత్వ పలు పథకాలను ఆవిష్కరణ చేశారు. ఆ తరువాత వ్యవసాయ, ఉద్యాన వనశాఖ అధికారులు అవగాహన కల్పించారు. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని రైతువేదికలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై లైవ్‌లో ప్రదర్శన ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ కార్యక్రమం ద్వారా పిఎం ధన్‌ధన్య క్రిషి యోజన, మిషన్ ఫర్ ఆత్మ నిర్భర్ ఇన్ పల్సెస్, అగ్రికల్చర్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ఫండ్, అనిమల్ హస్బెండరీ, ఫిషరీస్, ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్ వంటి పథకాలను ఆవిష్కరణ చేశారు. దీనిలో వ్యవసాయంకు, ఉద్యానవనంకు సంబంధించి పలు అంశాలను రైతులు తెలుసుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, మేడ్చల్ ఎడిఎ ఎస్.వెంకట్రామరెడ్డి, జిల్లా ఉద్యానవన అధికారి శ్రీధర్, మేడ్చల్ జిల్లాలోని అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తర్ణ అధికారులు, ఉద్యానవన అధికారులు, రైతులు పాల్గొన్నారు.


ఉచిత వైద్య శిబిరంలో ఆరోగ్య పరీక్షల దృశ్యం

## 379 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు

**శామీర్‌పేట, అక్టోబరు 11, ప్రభాతవార్త :** శామీర్‌పేట మండలం అలియాబాద్ మున్సిపాల్టీ పరిధిలోని మజీద్‌పూర్‌లో ఓ ఆసుపత్రి నిర్వాహకులు శనివారం ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ ప్రారంభించిన ఈ శిబిరంలో 379 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను ఉచితంగా పంపిణీ చేశారు. తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినిలు ఎన్ఎస్ఎస్ వలంటీర్లుగా వ్యవహరించారు. గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దటానికి ఏడు రోజుల పాటు ఎన్ఎస్ఎస్ విద్యార్థినిలు శిబిరాన్ని నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలతో నిరుపేదలకు ఆరోగ్యపరంగా మేలు జరుగుతుందన్నారు. ఆర్‌విఎం వర్గాలు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. ఆస్పత్రి ప్రతినిధి మంచినీళ్ల లక్ష్మణ్, తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ఆర్‌విఎం సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


గ్రూప్-1 అధికారిగా ఎంపికైన సల్మాను సన్మానిస్తున్న దృశ్యం

## పట్టుదల ఉంటేనే ఉన్నత స్థానం

**మేడ్చల్, అక్టోబరు 11. ప్రభాతవార్త :** మేడ్చల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తూ, అదే సమయంలో తన లక్ష్యాన్ని సాధించేందుకు సల్మా కృషి చేసి రాష్ట్ర స్థాయి అత్యున్నత ఉద్యోగం గ్రూప్-1 అధికారిగా నిలిచారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన సల్మా, ఉద్యోగ బాధ్యతలతో పాటు తన స్వప్నాన్ని సాకారం చేసుకోవడానికి రాత్రింబగళ్లు చదువుతూ ముందుకు సాగారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల చేయడంతో పట్టుదలతో చదివి సవాలును ఎదుర్కొని ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాలలో శనివారం కళాశాల ప్రిన్సిపాల్ యాదగిరి, అధ్యాపకులు, విద్యార్థులు ఆమెను సన్మానించారు. అనంతరం సల్మా మాట్లాడుతూ, జీవితంలో ఎత్తులు అధిరోహించాలంటే మనలో నిబద్ధత, సహనం, పట్టుదల ఉండాలని, విఫలతలు కూడా ఒక పాఠంలా తీసుకుంటేనే విజయం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి నూతనంగా ఆలోచిస్తూ, కృషిని ఆపకుండ ముందుకు సాగాలని విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు.

## సీతారామ దేవాలయ నిర్మాణానికి అంకురార్పణ



సీతారామచంద్ర స్వామి దేవాలయ నిర్మాణ నమూనా చిత్రం

**సిద్దిపేట అర్బన్, అక్టోబరు 11, ప్రభాతవార్త:**
సిద్దిపేట జిల్లా కేంద్రంలో మరో సీతారామచంద్రస్వామి దేవాలయ నిర్మాణానికి అంకుర్పణ చేయబోతున్నారు. భద్రాచలం రామాలయ తరహాలో సువిశాలంగా 2ఎకరాల విస్తీరణంలో ఆలయంనిర్మించడానికి నిర్వాహకులు సన్నహాలు చేస్తున్నారు. ఆలయం పట్టణానికి ఏదిశలో ఉంటే ప్రజలకు, భక్తులకు శ్రేయస్కరమో తదితర విషయాలపై వేదపండితులతో చర్చించారు. ఈమేరకు ఆలయనిర్మాణానికి ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా ఇంటింటికి రామాలయ నిర్మాణానికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేయడంతో పాటు ప్రధాన కూడలీలలో భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఆలయ నిర్మాణం హైదారాబాద్ రోడ్డులో చేపట్టడానికి నిర్వాహకులు కృషి చేస్తున్నారు. ఇప్పటికే ఆధ్యాత్మికకేంద్రానికి నిలయమైన సిద్దిపేటలో ధార్మిక కార్యక్రమాలు పెద్దయెత్తున కొనసాగుతున్నాయి. ఇప్పటికే సీతారామచంద్ర స్వామి దేవాలయ నమూనా తయారు చేయించారు. ఈక్రమంలో జిల్లా కేంద్రంలో మరో సీతారామచంద్రస్వామి ఆలయానికి అంకురార్పణ జరగనుండడంతో భక్తులు, ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

## డాక్టరేట్ పట్టా అందుకున్న ఓంప్రకాష్

**నాగల్‌గిద్ద, అక్టోబరు 11, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఉట్‌పల్లి గ్రామానికి చెందిన డి.ఓంప్రకాష్ గ్లోబల్ హుమెన్ పీస్ యూనివర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులుగా ఓవైపు, మరోవైపు సామాజిక సేవలు (రక్తదానం) చేస్తూ సమాజానికి తన వంతు అందిస్తున్న సేవలను గుర్తించి తనకు డాక్టరేట్ ప్రకటించడం ఆనందంగా ఉందని ఓంప్రకాష్ ఆనందం వ్యక్తంచేశారు. తనకు డాక్టరేట్ పట్టా వచ్చేలా సహకరించిన ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ తెలంగాణరాష్ట్రం నుంచి తనపేరును పంపిన సంస్థ రాష్ట్రచైర్మన్ నవోదయ సిద్దుకు, రాష్ట్ర కో-ఆర్డినేటర్ డాక్టర్ డిగ్గె బాబుకు ఓంప్రకాష్ ధన్యవాదాలు తెలిపారు.

## ఫేక్ కాల్‌ను నమ్మకండి-సిఐ

**సిర్గాపూర్, అక్టోబరు 11, ప్రభాతవార్త:**
డీప్‌ఫేక్‌కాల్స్ నుంచి అధికారులు, రాజకీయ పార్టీల నాయకులుగా మాట్లాడుతున్నట్లు ఎఐ ద్వారా ఫేక్ వీడియో కాల్స్ వస్తే సైబర్ ఫ్రాడ్‌కాల్‌గా గుర్తించాలని సిఐ వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. తమ డబ్బులు కాజేయడానికి సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త ఎత్తుగడలు వేస్తూ మాయజాలం చేస్తున్నారని, తెలిసిన నాయకుడి నుంచి మీకు కాల్స్ చేసినట్లు సాయం చేయాలని నమ్మించి ఫేక్ కాల్స్ చేసి డబ్బులు కాజేస్తారని సిఐ వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేయాలి




నిరసన తెలుపుతున్న ముగ్గురు పిల్లల తండ్రులు

**మర్కుక్, అక్టోబరు 11, ప్రభాతవార్త:**
స్థానికసంస్థల ఎన్నికల్లో ఇద్దరుపిల్లల నిబంధనను ఎత్తివేయాలని కోరుతూ ముగ్గురుపిల్లల తండ్రులు శనివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వం స్థానికసంస్థల ఎన్నికల్లో ఇద్దరుపిల్లల నిబంధనలు రద్దుచేసి ఇద్దరికంటే ఎక్కువమంది పిల్లలు ఉన్నవారుసైతం స్థానిక ఎన్నికల్లో పోటీచేసేందుకు అర్హత కల్పించాలని కోరారు. పక్కరాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఇద్దరుపిల్లల నిబంధన ఎత్తివేసినట్లు మనరాష్ట్రంలో కూడా అదేవిధంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ముగ్గురుపిల్లల తండ్రుల జెఎసి ఏర్పాటుచేసి ఉద్యమం ఉధృతంచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలచంద్రం, కనకయ్య, సత్యం, శ్రీశైలం, మంకేష్‌స్వామి, సత్యం, బాబు, వెంకట్, మొండిస్వామి, మహేష్, నరేందర్, భాస్కర్, నర్సింహారెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బడిని...తల్లిదండ్రులను మరువరాదు

**-కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రాం మహారాజ్**



సమావేశంలో మాట్లాడుతున్న ఆశ్రమ పీఠాధిపతి సంగ్రాం మహారాజ్

**నారాయణఖేడ్, అక్టోబరు 11, ప్రభాతవార్త:**
విద్యనేర్పిన బడిని, తల్లిదండ్రులను, గురువులను మరువరాదని కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి, అఖిలభారత సాధుసంతుల రాష్ట్ర ప్రతినిధి సంగ్రాం మహారాజ్ అన్నారు. శనివారం నారాయణఖేడ్ పట్టణంలోని శిశుమందిర్ పాఠశాలలో 2008-9 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు జన్మనిస్తారు. గురువులు మార్గనిర్దేశకులు అవుతారన్నారు. సరస్వతీ శిశుమందిరాలు దేశసంస్కృతిని కాపాడడమే కాకుండా విద్యార్థులకు సంస్కారాన్నందిస్తున్నాయన్నారు. పూర్వవిద్యార్థులు, ఆచార్యులకు సన్మానంచేయడం, పాఠశాల అభివృద్ధికి సహకరించడం గొప్ప విషయం అన్నారు. కార్యక్రమం లో శిశుమందిర్ పూర్వ ప్రధానాచార్యులు, ఆచార్యులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులతో బాలల పథసంచాలన్



రూట్‌మార్చ్ చేస్తున్న చిన్నారులు

**అమీన్‌పూర్, అక్టోబరు 11, ప్రభాతవార్త:**
అమీన్‌పూర్‌మండలం బీరంగూడనగర్‌శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రీయ స్వయం సేవక్‌సంఘ్ శతాబ్ది ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిష్టారెడ్డిపేటలో సుమారు 200మంది 5నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సుగల చిన్నారులతో బాలల పథసంచాలన్‌ను ఆకర్షణీయంగా నిర్వహించారు. కార్యక్రమానికిముందు కాషాయపతాకాన్ని ఎగురవేసి, దేశభక్తి నినాదాలతో పథసంచాలన్‌ను ప్రారంభించారు. కిలోమీటరు మేర గ్రామవీధుల గుండా చిన్నారులు రూట్‌మార్చ్ నిర్వహించారు. తమ పిల్లలను ఇలాంటికార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడమే గర్వకారణమని తల్లిదండ్రులు పేర్కొన్నారు. పిల్లల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావంవంటి విలువలను బలపరచడం సమాజబాధ్యత అని సంఘ్‌సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో పలువురు స్వయం సేవకులు పాల్గొన్నారు.

# సదాశివపేట పట్టణ అభివృద్ధికి శాయాశక్తుల కృషిచేస్తా

**-మున్సిపల్ అధికారులతో సమీక్షాసమావేశంలో జగ్గారెడ్డి**



సమీక్షాసమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**సదాశివపేట, అక్టోబరు 11, ప్రభాతవార్త:**
సదాశివపేట పట్టణ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషిచేస్తానని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని కందకం రోడ్డు పనుల కోసం పురపాలక సంఘం అధికారులతో సమీక్షాసమావేశం ఏర్పాటుచేశారు. శనివారం పట్టణంలోని కందకం రోడ్డు పనులకు పురపాలక సంఘం అధికారులతో సమీక్షాసమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. టిజిఐ ఐసి చైర్మన్ నిర్మలజగ్గారెడ్డిలు పాల్గొని అధికారులతో కలిసి కందకం రోడ్డు పరిశీలించి, అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. జగ్గారెడ్డి మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రూ.20కోట్లు 2014లో నేనే తెచ్చిన, ఇప్పుడు నేనే పూర్తిచేయాల్సి వస్తుందన్నారు. సదాశివపేటపట్టణం కందకం రోడ్డు పొడవు 2.5 కిలోమీటర్లు కల్వర్టులతో సహా దాదాపు పని పూర్తయిందని, ఈశ్వరమందిర్ దగ్గర ఏడు ఇళ్ళ తొలగింపులో సమస్య ఉందని, వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామంటే వారు ఒప్పుకోవడం లేదని, దానికి బదులుగా ఇంటిస్థలం, ఇల్లు నిర్మించి ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారని అధికారులు, స్థానిక నాయకులు జగ్గారెడ్డితో పేర్కొన్నారు. కందకం రోడ్ 2014 జనవరిలో ఉమ్మడిరాష్ట్రంలో మంజూరయితే, ఇప్పటివరకూ ఎందుకు పూర్తిచేయలేకపోయారని అధికారులను జగ్గారెడ్డి ప్రశ్నించారు. ఉమ్మడిరాష్ట్రంలో కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా, మున్సిపల్‌మంత్రి మహీధరరెడ్డి ఉన్నప్పుడు, స్పెషల్‌జిఓ తెచ్చి రూ.20కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. 11 సంవత్సరాలలో రూ.15కోట్లు ఖర్చుచేశారు. ఇప్పటికీ పూర్తి చేయలేకపోయారు. 2014లో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కందకంరోడ్డు కోసం రూ.20కోట్లు తెస్తే ఇంకా రూ.5కోట్ల పనులు ఈ 11ఏళ్లలో పూర్తిచేయలేక పోయారన్నారు. 2014లో నేను తెచ్చిన రూ.20కోట్ల జిఓకు, 11ఏళ్ల తర్వాత మళ్లీ నేనే ఇప్పుడు రివ్యూచేయాల్సి వస్తుందంటే సదాశివపేట ప్రజలు ఆలోచించాలన్నారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ దగ్గరకు వెళ్ళి ఎన్నోసార్లు అడిగామని, ఆకుంపటి మనకెందుకు అని, వదిలేయమని చెప్పి పట్టించుకోలేదని జవాబిచ్చారు. మంత్రి హరీష్‌రావు దృష్టికి సైతం కందకం రోడ్డు విషయం తీసుకెళ్లామని, నిర్వాసితుల సమస్య తీర్చమని అడిగామని జగ్గారెడ్డికి వివరించారు. నిర్వాసితులకు డబుల్ బెడ్ రూంలు తప్ప వేరే ఏపరిహారం ఇచ్చేదిలేదని హరీష్‌రావు చెప్పారని, కందకం రోడ్ సమస్యను ఇటు చింతా ప్రభాకర్, అటు హరీష్‌రావు పట్టించుకోలేదని స్థానికులు తెలిపారు. ఇప్పుడు మా ప్రభుత్వం ఉంది. సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు నా మాట వింటారు. నిధులు తెచ్చే అవకాశం ఉంది. కాబట్టి నేను మళ్ళీ కందకంరోడ్‌పై రివ్యూ చేస్తున్నా అన్నారు. 8మంది నిర్వాసితులకు ఒక్కొక్కరికి 150గజాలస్థలం, స్లాబ్ ఉన్నవారికి రూ.15లక్షలు, రేకులు ఉన్నవారికి రూ.10లక్షల పరిహారం ఇచ్చేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. రోడ్ వెడల్పు విషయంలో స్థానికులకు కావాల్సిన పరిహారం ఎంత? వారు ఏం కోరుకుంటున్నారో తెల్సుకుని ప్రతిపాదన సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ముఖ్యస్థలాల్లో జంక్షన్‌ల ఏర్పాటుకు ప్రతిపాదన సిద్ధంచేయాలన్నారు. కోర్టుకేసులు ఉన్నప్లేస్‌లలో వదిలి, మిగతా చోట పనులు వెంటనే ప్రారంభించాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడిల రామ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ కంది కృష్ణ, పట్టణ పార్టీ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మాజీ బిసి కార్పొరేషన్ డైరెక్టర్ పట్నం సుభాష్, మాజీ కౌన్సిలర్లు. గుండు రవికుమార్, వాజిద్, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, చిరు, బిట్ల ప్రేమ్‌కుమార్, కోడూరు శరత్‌చంద్ర, చోటుబాయ్, ఇంజనీర్ రాజేష్, సంబంధిత అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాస్వేచ్ఛను దుర్వినియోగం చేస్తున్నవారిని కఠినంగా శిక్షించాలి



నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, అక్టోబరు 11, ప్రభాతవార్త:**
సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి భూషణ్‌రామకృష్ణ గవాయిపై ఛాందసవాది చెప్పువిసరడాన్ని అత్యున్నత న్యాయస్థానాన్ని అవమానించడమేనని నవజీవన్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు మెలుగు బాలరాజు, ప్రధానకార్యదర్శి కర్రె స్వామిలు అన్నారు. జిల్లాకేంద్రంలోని బిజెఆర్ భవన్‌లో శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈదురదృష్టకర సంఘటనను దేశ ప్రజలందరూ తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఉన్న స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని వారు కోరారు. ఈసందర్భంగా నవజీవన్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో సభ్యులు ఎస్.కనకయ్య, పి.మల్లేశం, కె.మల్లేశం, కె.రవి, నవీన్, యాదగిరి, రవి, గంగాధర్, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ లోపాలను సవరించి వెంటనే బిల్లులు చెల్లించాలి



సమావేశంలో మాట్లాడుతున్న శెట్టిపల్లి సత్తిరెడ్డి దృశ్యం

**కొమురవెల్లి, అక్టోబరు 11, ప్రభాతవార్త:**
ఇందిరమ్మ ఇళ్ల ఆన్‌లైన్‌లో ఉన్న లోపాలను పరిష్కరించి లబ్ధిదారులకు బిల్లులు చెల్లించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. మండలకేంద్రంలో శనివారం ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల పరిధిలోని 11 గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయన్నారు. ఇంటి నిర్మాణ పనులు చేపట్టి పూర్తికావస్తున్నా, ఆన్‌లైన్‌లో ఫోటో క్యాప్చుర్స్, ఓటిపి రావటంలేదని తదితర కారణాలతో లబ్ధిదారులకు బిల్లులు రావడం లేదన్నారు. దీంతో లబ్ధిదారులు వడ్డీవ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. అధికారులు ఇందిరమ్మ ఇళ్ల ఆన్‌లైన్‌లో ఉన్న లోపాలను సవరించి లబ్ధిదారులకు బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. కార్యక్రమంలో పార్టీనాయకులు తాడూరి రవీందర్, తాడూరి మల్లేశం, నీల బిక్షపతి, ఉల్లంపల్లి సాయిలు, ఆరుట్ల రవీందర్, ఉల్లపల్లి నర్సవ్వ, తాడూరి భరత్‌కుమార్, దాసరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మెట్రోలో ప్రయాణించిన ఎమ్మెల్సీ

**రామచంద్రాపురం, అక్టోబరు 11, ప్రభాతవార్త:**
మియాపూర్ మెట్రో స్టేషన్ నుంచి హైద్రాబాద్‌లోని నాంపల్లి మెట్రో స్టేషన్ వరకు బిజెపి పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి ప్రయాణించారు. నాంపల్లిలోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో పార్టీకార్యక్రమంలో అంజిరెడ్డి పాల్గొన్నారు. మెట్రోలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి ప్రయాణిస్తూ మెట్రో అందిస్తున్న సేవలను, అందించాల్సిన సేవలను ప్రయాణీకులను అడిగి తెలుసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ చొరవతో హైద్రాబాద్‌లో చాలా ప్రాంతాలకు మెట్రోసేవలు అందుతున్నాయన్నారు. ప్రయాణీకులు సురక్షింగా త్వరితగతిన గమ్యస్థానాలకు చేరుకుంటున్నారని, ప్రయాణీకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలుతీసుకోవాలని మెట్రో అధికారులకు ఎమ్మెల్సీ అంజిరెడ్డి సూచించారు.

## రెండు కుటుంబాల ఘర్షణను రాజకీయం చేయొద్దు

**-బిజెపి మండలశాఖ అధ్యక్షులు సంతోష్**



ఏడుపాయల్లో మాట్లాడుతున్న బిజెపి మండలశాఖ అధ్యక్షులు సంతోష్

**పాపన్నపేట, అక్టోబరు 11, ప్రభాతవార్త:**
ఇటీవల నాగ్సాన్పల్లిలో రెండు కుటుంబాల మధ్య జరిగిన దాడిలో ఓ వ్యక్తి మరణించగా, దాన్ని కొంతమంది రాజకీయం చేసేందుకు ప్రయత్నించడం తగదని జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్డాస్ మల్లేశంగౌడ్, మండలశాఖ అధ్యక్షులు సంతోషాచారి ఖండించారు. శనివారం వారు ఏడుపాయల్లో విలేకరులతో మాట్లాడుతు నాగ్సాన్పల్లిలో జరిగినసంఘటనలో మరణించినవ్యక్తి కుటుంబాన్ని వరామర్శించడానికి వచ్చిన మజిలీస్ బచావో తహరీక్ స్పోక్స్ పర్సన్ అంజదుల్లాఖాన్ మెదక్ ఎంపి రఘునందన్‌రావుపై అసత్య ఆరోపణలు చేశాడని అన్నారు. రఘునందన్రావు గెలిచిన తర్వాత మత విద్వేషాలు పెరిగాయని ఆరోపించడం శుద్ధ అబద్ధమన్నారు. అంజదుల్లాఖాన్‌పై పాపన్నపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం శ్రీనివాస్, బైండ్ల సత్యనారాయణ, రంజిత్‌రెడ్డి, మండలనాయకులు ఉన్నారు.

## బిసిల జీవితాలతో చెలగాటమాడితే సహించం

**-జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరి**

**గజ్వేల్, అక్టోబరు 11, ప్రభాతవార్త:**
స్థానికసంస్థల ఎన్నికలతోపాటు విద్య, ఉద్యోగనియామకాల్లో బిసి రిజర్వేషన్ల అమలుకు కలిసిరాని రాజకీయపార్టీలకు పుట్టగతులుండవని జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొట్టాల యాదగిరిముదిరాజ్ అన్నారు. శనివారం గజ్వేల్‌పట్టణంలో ఏర్పాటుచేసిన మీడియాసమావేశంలో మాట్లాడుతూ కోర్టులను అడ్డుపెట్టుకొని 42శాతం రిజర్వేషన్‌ను అడ్డుకున్నారని, వారికి రాజకీయ భవిష్యత్తు ఉండదని స్పష్టంచేశారు. బిసిల జీవితాలతో చెలగాటమాడితే ఊరుకునేదిలేదని హెచ్చరించారు. బిసిరిజర్వేషన్ అమలుకు ప్రతి ఒక్క రాజకీయపార్టీ సహకరించాలన్నారు. అసెంబ్లీలో ఆమోదం పొందినప్పటికీ గవర్నర్, రాష్ట్రపతి వద్ద బిసి బిల్లు పెండింగ్‌లో ఉండడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రపతి, గవర్నర్ వద్ద ఉన్న పెండింగ్ బిల్లుల ఆమోదానికి సిఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నించకపోవడం సరైందికాదన్నారు. కార్యక్రమంలో గజ్వేల్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నర్సింహాచారి, న్యాయవాది శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రైతులకు మద్దతు ధర అందించాలి

**-మొక్కజొన్న పంటను అమ్ముకోవడానికి నానా ఇబ్బందులు పడుతున్న రైతులు**
**-పట్టింపులేని రాష్ట్ర సర్కార్**
**-బిఆర్‌ఎస్ రాష్ట్రనాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి**



రైతులతో కలిసి మాట్లాడుతున్న బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి

**సిద్దిపేట అర్బన్, అక్టోబరు 11, ప్రభాతవార్త:**
గత కొద్దిరోజులుగా యూరియా కోసం చెప్పులు, పాస్‌బుక్‌లు లైన్‌లోపెట్టి పడిగాపులుకాసిన రైతులు ప్రస్తుతం పండించిన పంటను అమ్ముకోవడానికి నానా ఇబ్బందులు పడుతున్నా, రాష్ట్ర సర్కార్ మాత్రం పట్టించుకున్న పాపానపోవడంలేదని బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో మొక్కజొన్న పంటను అమ్ముకోవడానికి రైతులు పడుతున్న ఇబ్బందులను శనివారం అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యార్డులో మొక్కజొన్నపంటను అమ్ముకోవడానికి రైతులు 20రోజులుగా పడిగాపులు కాస్తున్నారని తెలిపారు. రైతులుపడుతున్న ఇబ్బందులను దృష్టిలోపెట్టుకొని వెంటనే మార్కెట్‌యార్డులో రాష్ట్ర సర్కార్ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని డిమాండ్‌చేశారు. రాష్ట్ర సర్కార్ మొక్కజొన్న కొనుగోలుకేంద్రాలను ఏర్పాటుచేయకపోవడంతో రైతులు తక్కువధరకు దళారులకు అమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి రైతులకు మద్దతుధర అందించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ప్రభుత్వానికి లేఖలు రాసినా పట్టించుకోవడంలేదన్నారు. ఉమ్మడిరాష్ట్రంలో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడ్డారో నేడు కాంగ్రెస్‌పాలనలో అవే ఇబ్బందులు పడాల్సివస్తుందని అన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు మద్దతుధర అందించకుంటే మాజీ సిఎం కెసిఆర్, మాజీమంత్రి హరీష్‌రావు పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు దరిపల్లి శ్రీను, సంతోష్, రైతులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ములుగు, అక్టోబరు 11, ప్రభాతవార్త:**
ములుగు మండలపరిధిలోని కొక్కొండ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఈనెల 12వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని మండల విద్యుత్‌శాఖ ఎఈ శ్రీనివాస్ తెలిపారు. సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కెవి బస్వాపూర్ ఇండస్ట్రియల్, 11 కెవి సింగన్నగూడ ఎజిఎల్‌ఫీడర్లపై విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరుగుతుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అంతరాయానికి సహకరించాలని కోరారు.

## విద్యుత్ సిబ్బందిని అభినందించిన ఏడిఈ



చెరువుమధ్యలోని స్తంభంపై మరమ్మతులుచేస్తున్న విద్యుత్‌సిబ్బంది

**ములుగు, అక్టోబరు 11, ప్రభాతవార్త:**
ములుగు మండలపరిధిలోని బండమైలారం గ్రామంలోగల చెరువుమధ్యలో ఉన్న విద్యుత్ స్తంభంపై ఏర్పడిన సమస్యను విద్యుత్‌శాఖ సిబ్బంది పరిష్కరించడం పట్ల ఏడిఈ శ్రీనివాసులు, ఏఈ శ్రీనివాస్ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండమైలారం సబ్‌స్టేషన్ నుండి 11 కెవి కొత్తూర్ ఎజిఎల్ ఫీడర్‌పై 11కెవి డిస్క్, ఇన్సులేటర్ ఫెయిల్ కావడంతో విద్యుత్ అంతరాయం జరిగిందని, చెరువుమధ్యలో ఉన్న స్తంభంపై ఈసమస్య ఏర్పడడంతో విద్యుత్ లైన్ ఇన్‌స్పెక్టర్ బాలయ్య, జూనియర్ లైన్‌మెన్ కరుణాకర్, ఆర్‌టిజిఎస్ ప్రభాకర్‌లు ప్రాణాలకుతెగించి చెరువుమధ్యలో ఉన్న స్తంభంపైకి ఎక్కి సమస్యను పరిష్కరించినట్లు తెలిపారు. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించినందుకు రైతులుసైతం విద్యుత్ అధికారులను అభినందించారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంచేస్తే ఆందోళనలు చేస్తాం

**ఎబివిపి జిల్లా కన్వీనర్ : సావుల ఆదిత్య**



విలేకరులతో మాట్లాడుతున్న ఎబివిపి నాయకులు

**హుస్నాబాద్‌టౌన్, అక్టోబరు 11, ప్రభాతవార్త:**
రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ ఇలాకాలో విద్యార్థులు నాణ్యమైనవిద్యకు ఇబ్బందులుపడడంతోపాటు విద్యారంగ సమస్యలతో సతమతమవుతున్నారని ఎబివిపి జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో విద్యావస్థను నిర్వీర్యం చేయకుండా అభివృద్ధిచేయాలని డిమాండ్‌చేశారు. హుస్నాబాద్ పట్టణంలో బాలికల, మహిళాజూనియర్ కళాశాలలలో మౌలికసదుపాయాలు కల్పించాలన్నారు. రెండుకళాశాలలు పురాతనమైనవని మరమ్మతుచేసి సుందరీకరణ చేసి విద్యార్థులకు అందించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు అద్దె భవనంలో కొనసాగుతున్నాయని వెంటనే పక్కా భవనాలు నిర్మించాలన్నారు. అక్కన్నపేట మండల కేంద్రంలో జూనియర్‌కళాశాలను ఏర్పాటుచేయాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితంమాత్రం శూన్యమన్నారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంచేస్తే ఆందోళనలు చేస్తామన్నారు. సమావేశంలో ఎబివిపి జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాజేష్, నగర కార్యదర్శి భీమగోని చరణ్, ఉపాధ్యక్షులు రాహుల్, సంయుక్త కార్యదర్శి అంజి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గేదెను తప్పించబోయి చెట్టును ఢీకొట్టిన కారు

**-ముగ్గురికి గాయాలు**

**కొండపాక, అక్టోబరు 10, ప్రభాతవార్త:**
శనివారం హైదరాబాద్ నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న కారు కొండపాక స్టేజి రవీంద్రనగర్‌వద్దకు రాగానే అకస్మాత్తుగా రోడ్డుపైకివచ్చిన గేదెను తప్పించబోయి కారు రోడ్డుక్రిందకు దూసుకపోయి ఎదురుగా ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టింది. ఈసంఘటనలో కారులో ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా, మరొకరికి స్వల్పగాయాలైనట్లు 108సిబ్బంది తెలిపారు. గాయాలపాలైన వారిని చికిత్స చేయించడానికి సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## మద్యానికి బానిసై యువకుడి ఆత్మహత్య

**జోగిపేట, అక్టోబరు 11, ప్రభాతవార్త:**
మద్యానికి బానిసై ఓయువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలపరిధిలోని చింతకుంటలో శనివవారం జరిగింది. ఇందుకు సంబంధించి జోగిపేట ఎస్ఐ పాండు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చింతకుంట గ్రామానికి చెందిన నిరుడి బాలరాజ్(22) అనే యువకుడు ఈనెల 10న ఇంటినుంచి వెళ్లిపోయాడు. మద్యానికి బానిసైన అతను ఎంతకీ ఇంటికి తిరిగిరాకపోవటంతో చుట్టుపక్కల వెతికినప్పటికీ దొరకకపోవటంతో, వెతకగా చింతకుంట శివారులోని పొలంవద్ద చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి ఆశమ్మ ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ పాండు తెలిపారు.

## వృద్ధురాలినుంచి దొంగతనం కేసులో నిందితుడి అరెస్ట్

**-నిందితుడి నుంచి పలు ఆభరణాలు, బైకు స్వాధీనం**
**-జోగిపేట సిఐ అనిల్‌కుమార్**



అరెస్ట్ చేసిన నిందితుడిని చూపుతున్న పోలీసులు

**జోగిపేట, అక్టోబరు 11, ప్రభాతవార్త:**
వృద్ధురాలిని చంపుతానని బెదిరించి ఆమెవద్ద ఉన్న కాళ్లకడియాలు, బంగారుమాటీలు గుంజుకున్న పాత నేరస్థుడిని అరెస్ట్‌చేసి, అతనినుంచి పలు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు జోగిపేట సిఐ అనిల్‌కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆయన శనివారం వెల్లడించారు. సంగాంరెడ్డికిచెందిన మంగళి సత్యమ్మ తనచెల్లెలిదగ్గరకు వెళ్లేందుకు సంగారెడ్డిలోని శుక్రవారం అడ్డాకూలీలుండే చోట నిలుచోవటంతో, అక్కడకువెళ్లిన చిలిపిచెడ్ మండలం బంజారనగరతాండకు చెందిన రమావత్ బన్సిలాల్ తనబైక్‌పై సంగారెడ్డిలోని అడ్డాకూలీలుండే చోటుకువెళ్లి మంగళి సత్యమ్మతో తానుకూడా అటేవెళ్తున్నానని నమ్మించి, ఆమెను తన బైక్‌పై ఎక్కించుకొని తాడాదాన్‌పల్లి చౌరస్తా దాటగానే గొంగ్లూరు గ్రామ శివారులో ఆమెనుబెదిరించి, సత్యమ్మవద్దనుంచి కాళ్లకడియాలు, బంగారు మాటీలు గుంజుకుని పరారయ్యాడు. మంగళి సత్యమ్మ ఫిర్యాదుమేరకు దర్యాప్తు చేపట్టి నిందితుడిని అదుపులోకితీసుకొని విచారించగా నేరం చేసినట్లు అంగీకరించాడని, ఇతనిపై బైకుల దొంగతనం కేసు, రేప్, ఒకహత్య, దోపిడీ కేసులున్నట్లు సిఐ అనిల్‌కుమార్ తెలిపారు. కాగా, అతడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచినట్లు ఆయన తెలిపారు.